REGD NO : APTEL 16144

# జనస్వరం
పవర్
అక్షరమే ఆయుధం

www.janaswaram.com



నిజాలను నిర్లక్ష్యం చేస్తే అవి రెట్టింపు శక్తితో ప్రతీకారం తీర్చుకుంటాయి

- సర్దార్ వల్లభాయ్ పటేల్

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 132 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (05-02-2023) | పేజీలు : 9

## సబ్ ప్లాన్ అమలులో వైసీపీ వైఖరి మోసపూరితం

- నిధులు దారి మళ్లించి బుకాయిస్తున్నారు.
- రెల్లి సమితి నాయకులతో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**మంగళగిరి, (జనస్వరం) :** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలులో వైసీపీ ప్రభుత్వ వైఖరి కచ్చితంగా మోసపూరితమేనని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. నిధులు దారి మళ్లించింది చాలక అడ్డగోలుగా బుకాయిస్తోందన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు కూడా లేనిపోని నిబంధనలు పెట్టి ఈ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందని తెలిపారు. ఆదివారం ఉదయం గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెల్లి సమితి ప్రతినిధులు మనోహర్‌ని కలిశారు. ఈ సందర్భంగా రెల్లి సమితి నాయకులు తమ వర్గం సమస్యలు చెప్పుకొన్నారు. ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నా తమకు ఉద్యోగ భద్రత దక్కలేదని, సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదని, సబ్ ప్లాన్ నిధులు తమకు చేరడం లేదని చెప్పారు. కుల ధ్రువీకరణ పత్రం కోసం వెళ్తే. మైగ్రేషన్ సర్టిఫికెట్ కావాలని అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెల్లి కార్మికుల సమస్యలు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తామని, త్వరలో ఆయనతో ఓ ప్రత్యేక సమావేశం మంగళగిరి కార్యాలయంలో ఏర్పాటు చేస్తామని మనోహర్ హామీ ఇచ్చారు.

**'సమస్యలు చెప్పుకొన్న కృష్ణ బలిజ సంఘం నాయకులు**

ఆంధ్రప్రదేశ్ కృష్ణ బలిజ సంఘం నాయకులు మనోహర్‌ని తెనాలిలో కలిసి తమ సమస్యలు విన్నవించారు. తమ వర్గం బలంగా ఉన్న చోట రాజకీయ ప్రాధాన్యత లభించే ఏర్పాటు చేయాలని, అత్యంత వెనుకబడిన కులమైన తమను బీసీ–డి నుంచి బీసీ–ఏకి మార్చేందుకు కృషి చేయాలని కోరారు. కృష్ణ బలిజల సమస్యలు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో చర్చిస్తానని మనోహర్ హామీ ఇచ్చారు.

## దేశంలో అత్యంత సంపన్నుడు సీఎం జగన్

- 'క్లాస్ వార్' గురించి మాట్లాడటం దౌర్భాగ్యం
- ట్విటర్లో జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు

**అమరావతి, (జనస్వరం) :** ఏపీ సీఎం దేశంలో అందరి కంటే 'ఎ క్లాస్' అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. దేశంలోని ముఖ్యమంత్రుల సంపద మొత్తం కలిపినా అంత కంటే ఎక్కువ సంపద ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రికే ఉంటుందన్నారు. పవన్ కల్యాణ్ చేసిన ట్వీట్స్ అనువాద రూపమిది.

ఆక్సిమొరాన్ (నామవాచకం) – అర్థం – పొంతన లేని పదాల కలయిక (ఉదా: నిరుపేద ప్రజలు నివసించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ధనిక ముఖ్యమంత్రి అన్న చందంగా...) సూక్ష్మార్థం : మన ముఖ్యమంత్రి సంపద ఎంతంటే దేశ ముఖ్య మంత్రుల సంపద మొత్తం కలిపినా అంత కన్నా ఎక్కువే.. అందుకే ఏపీ సీఎం, అందరికంటే 'ఏ క్లాస్!'

ఆంధ్రప్రదేశ్ సంపద ఉన్నవారు, లేనివారు అనే క్లాసులు లేనే లేవు. ఎందుకంటే వైసీపీ క్రూరత్వంతో రాష్ట్ర ప్రజలను బానిసలుగా మార్చింది. భూముల నుంచి ఇసుక వరకూ... మద్యం నుంచి మైన్స్ వరకూ.. అడవుల నుంచి కొండల వరకూ.. పేపర్ నుంచి ఎర్రచందనం వరకూ.. రాష్ట్రం నుంచి వచ్చే ప్రతీ పైసా మన సంపన్న ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉంది... కాబట్టి.. ఆయన నిజంగా 'క్లాసిక్',

ఏపీలోని పేద ప్రజలను దీనాతిదీనులుగా వైసీపీ మిగిల్చింది. వారి జీవితాలను, ఆత్మ గౌరవాన్ని, కష్టాన్ని కేవలం కొన్ని వందల రూపాయల బిచ్చంతో అమ్మేసింది!

ఏపీలోని మధ్యతరగతి ప్రజలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నారు. వైసీపీ ప్రభుత్వం వారిని పన్ను చెల్లించే నోరెత్తలేని సేవకులుగా పరిగణిస్తోంది!

ఏపీ నుంచి పెట్టుబడిదారులు పారిపోతున్నారు. ఇదే వైసీపీ 'మాస్టర్ – క్లాస్'

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వైసీపీ పెట్టుబడులు ప్రవాహాన్ని తీసుకువచ్చింది కదా ఇక ఎవరికి కావాలి ఈ దావోస్.. మన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఎప్పుడో నూడిల్స్ సెంటర్, టీ స్టాల్స్ ఎప్పుడో ప్రారంభించేశారు. ఇక ఐటీ కంపెనీల బ్రాంచీల ఏర్పాటు మాత్రమే మిగిలింది. ఇదొక మరో 'క్లాస్' చర్య

అరకులో బాక్సైట్ మైనింగ్ను సమర్థిస్తూ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న భారతదేశంలోని అత్యంత సంపన్న ముఖ్యమంత్రి 'క్లాస్ వార్' అంటూ కామ్రేడ్ చారు ముజుందార్, కామ్రేడ్ నాగిరెడ్డి, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వారి గురించి మాట్లాడుతారు. ఏమిటీ దౌర్భాగ్యం!.

**మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి**

జనసేన పార్టీకి కార్యకర్తలే బలం. వారే మా సంపద. రెండు విడతలుగా విజయవంతం అయిన



జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ మూడో విడతగా ఈ నెల 10వ తేదీన మొదలై 28వ తేదీ వరకు సాగుతుందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. గత రెండు విడతల్లోనూ పార్టీ క్రియాశీలక సభ్యులను చేర్చడం కోసం ఎంతో కష్టపడి పనిచేసిన సుమారు 6,400 మంది పార్టీ వాలంటీర్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పార్టీ క్రియాశీలక కార్యకర్తల సభ్యత్వ నమోదు, ప్రమాద బీమా నమోదు నిమిత్తం తన వంతుగా రెండు విడతల్లోనూ రూ.2 కోట్లు విరాళం ఇచ్చిన విషయం తెలిసిందే. మూడో విడతలోనూ తన వంతుగా కార్యకర్తల బీమా కోసం ఈ నెల 10వ తేదీన తన వంతు విరాళం అందిస్తున్నట్లు తెలిపారు. మూడో విడతలోనూ బలమైన స్ఫూర్తితో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమష్టిగా ముందుకు తీసుకువెళ్లి, విజయవంతం చేయాలని కోరారు.

## క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేసుకోండి

- 10న క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు ప్రక్రియ ప్రారంభం
- జనసేన పార్టీ పీఏసీ సభ్యులు నాగబాబు



**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేన క్రియాశీలక సభ్య త్వం ద్వారా పార్టీతో అనుబంధం మరింత పెంపొందించుకోవడానికి ఈ నెల 10 నుండి ప్రారంభమయ్యే మూడ వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వారు జన సేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకుంటారని ఆశిస్తున్నామని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు నాగబాబు అన్నారు. పార్టీ జెండా భుజాన మోసే కార్యకర్తల సంక ల్పం, పట్టుదలను జనసేన ఏనాడూ విస్మరించదని, గతం లో సభ్యత్వ నమోదు చేసుకున్న వారు రెన్యువల్ చేసుకో వడానికి, కొత్తగా క్రియాశీలక సభ్యత్వం పొందడానికి ఫిబ్రవరి 10 నుండి 28 వరకు అవకాశం ఉంటుంద న్నారు. జనసేన పార్టీకి కార్యకర్తలే వెన్ను దన్ను, ముఖ్యం గా క్రియాశీలకంగా ఉండే కార్యకర్తల కృషి ఫలితంగానే పార్టీ బలంగా ప్రజల్లోకి వెళ్తుందని విశ్వసిస్తున్నామన్నారు. రెండు సంవత్సరాలుగా లక్షల సంఖ్యలో జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదయ్యాయన్నారు. ఈ సంవత్సర కూడా క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ విజయవంతం చేయాలని జనసేన నాయకులను, వీర మహిళలను, జనసైనికులను ఆయన కోరారు. ముఖ్యంగా ఈ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియలో పార్టీ క్రియాశీలక వాలంటీర్ల కృషి మరువలేనిదన్నారు. కార్యకర్తలకు భరోసాను కల్పించడం తమ బాధ్యత కార్యకర్తలు, వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడం బాధ్యతగా భావించే పవన్ కళ్యాణ్ ప్రమాద బీమా ప్రీమియం కోసం తమ వ్యక్తిగత సంపాదన నుంచి ప్రతీ సంవత్సరం కోటి రూపాయలు "క్రియాశీలక కార్యకర్తల భరోసా భీమా" కోసం ఇస్తున్నార న్నారు. ఇప్పటి వరకూ 265 మంది బాధిత కుటుంబా లకు 5 కోట్ల 40 లక్షల 90 వేల భీమా చెల్లించారని, కార్యకర్తలు, వారు కుటుంబాల భద్రత గురించి ఆలోచించి వ్యక్తిగత సంపాదన నుంచి కోట్ల రూపాయలు పార్టీ కార్యకర్తల కోసం వెచ్చించే అధ్యకుడిగా పవన్ కళ్యాణ్ తప్ప ప్రపంచంలోనే ఇంకొకరు ఉండరనేది వాస్తవమన్నారు. వినూత్నమైన ఈ భరోసా రాజకీయ పార్టీల్లో అరుదుగా మాత్రమే కనిపిస్తుందన్నారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గత రెండు విడతలు విజయవంతంగా చేపట్టిన క్రియాశీలక వాలంటీర్లు, జనసేన నాయ కులు, జనసైనికులు, వీర మహిళలు ఈ సంవత్సరం కూడా మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.




సలహాదారుల వ్యవస్థ రాజ్యాంగబద్ధతపై జగన్ సర్కార్‌కు హైకోర్టు మొట్టికాయలు!

# కేంద్ర బడ్జెట్... ఏపీ ఆశలు హాంఫట్!

- నిధులు రాబట్టుకోవడంలో ఉదాసీనత
- రాష్ట్రానికి దక్కింది రిక్తహస్తమే
- జగన్ ప్రభుత్వ చేతగానితనం

అడగనిదే అమ్మయినా పెట్టదు.. కేంద్రం అయినా అంతే.. అడిగితే అమ్మ పెడుతుందేమో కానీ.. కేంద్రాన్ని అడిగి ఊరుకుంటే సరిపోదు.. ఒప్పించాలి.. ఒత్తిడి తేవాలి.. ప్రశ్నించాలి.. అవసరమైతే మెడలు వంచాలి.. 'కేంద్రం మెడలు వంచయినా రాష్ట్రానికి ప్రయోజనాలు సాధిస్తాం. మాకు అధికారం ఇచ్చి చూడండి...' అంటూ పాదయాత్రల నాడు పదే పదే చెప్పిన జగన్ మోహన్ రెడ్డి మాటలు ఇంకా ఆంధ్రప్రదేశ్ ప్రజల చెవుల్లో మార్మోగుతూనే ఉన్నాయి. జగన్ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు అయిపోయింది. మరి మెడలు వంచారా? లేదు.. మెడలు వేలాడేశారు! ఇప్పుడు ఆ మాటలు తల్చుకునే ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు నిట్టూర్పులు విడుస్తున్నారు. ఎందుకంటే... తాజాగా కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రాకు ఒరిగింది దాదాపు శూన్యం! పెండింగ్ ప్రాజెక్టులు అనేకం ఉన్నా విదిల్చిన నిధులు అంతంతమాత్రమే! ఏం కేంద్రానికి బాధ్యత లేదా? రాజధాని సైతం సరిగా లేని ఆంధ్రాకు విభజన నాటి హామీలను నెరవేర్చాలనే ఆలోచన లేదా? ఉండచ్చు... కానీ కేంద్ర దృష్టిలోంచి చూస్తే అనేక రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు. మనమే పూనుకోవాలి.. విభజన నాటి నుంచి పేరుకుపోయిన సమస్యలను పదే పదే గుర్తు చేయాలి. గుర్తు చేస్తే సరిపోదు.. పకడ్బందీగా అధికారులతో ఫైల్స్ పుటప్ చేయించాలి. వాటిని అందించినా సరిపోదు.. సమయానుకూలంగా ఫాలో అప్ చేయాలి..



అందులోనూ కేంద్ర బడ్జెట్ లాంటి సందర్భాలు వచ్చినప్పుడు ముందు నుంచీ మేల్కోవాలి.. రాష్ట్ర ప్రజల అవసరాలను, ఆంకాంక్షలను కొన్ని నెలల ముందుగానే నొక్కి వక్కాణించాలి.. ఇదంతా ప్రజల ఆశలను నెరవేర్చాలనే తపన రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నప్పుడే సాధ్యమవుతుంది. కానీ... అదిగో దగ్గరే చేష్టలుడిగిపోతే ఏమవుతుంది? ఇప్పుడదే జరిగింది. కేంద్రం నిర్లక్ష్యం కావచ్చు.. రాష్ట్రం ఉదాసీనత కావచ్చు.. మొత్తానికి ఏమైతేనేం.. ఓ మంచి అవకాశం చేజారిపోయింది.. ఎన్నికలకు ముందు లోక్ సభ పూర్తి స్థాయి చిట్టచివరి బడ్జెట్.. అన్ని ప్రాంతాల వారినీ సంతృప్తి పరచాలని చూసే కేంద్ర ప్రయత్నం.. అందరి ఆమోదం పొందాలనే కసరత్తు.. ఇన్ని సానుకూలతలు ఉన్నా.. ఆంధ్ర ప్రజలకు దక్కింది మాత్రం రిక్తహస్తమే! అయినా కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉందంటూ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి కితాబులు.. ఎందుకింత సాగిలపాటు? ఈ బడ్జెట్‌లో ఆంధ్రాకి ఒరిగిందేమీ లేదని చెప్పలేనంత బలహీనత దేనికి? అందుకనే రాష్ట్ర ప్రజలు నిర్వేదంలో ఉన్నారు. ఆ నిర్వేదం వాడిని, ఆ నిట్టూర్పుల వేడిని అర్థం చేసుకోవాలంటే.. రాష్ట్రానికి అవసరమైనవేంటో, అవి రాక పోవడం వల్ల జరిగే నష్టమేంటో తెలుసుకోవాలి.

**మాటలు తప్ప చేతలేవీ?**

"పాతిక మంది ఎంపీలనివ్వండి. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తాం. రాష్ట్రాన్ని స్వర్ణయుగంలోకి నడిపిస్తాం..." అంటూ మాటలు కోటలు దాటించిన జగన్, చేతల దాకా వచ్చేసరికి గడప దగ్గరే బొక్కబోర్లా పడ్డారు. రాజ్యసభతో కూడా కలుపుకొని గెలిపించింది 31 మంది ఎంపీలు. ఎన్నోసార్లు పార్లమెంటు సమావేశాలు జరిగాయి. ప్రతి సమావేశం ప్రశ్నించడానికి ఓ అవకాశమే. ఆంధ్రాకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడానికి ఓ బలీయమైన వేదికే. కానీ ఏం జరిగింది? పోలవరం ప్రాజెక్టును ముందుకు నడిపించలేదు.. రాజధాని నిర్మాణానికి నిధులు రాబట్టుకోలేదు.. విభజన హామీల అమలును సాధించలేదు.. ముఖ్యమంత్రి జగన్ కూడా పదే పదే ఢిల్లీ వెళ్లారు. వెళ్లినప్పుడల్లా ఢిల్లీ పెద్దలకు వెంకటేశ్వర స్వామి విగ్రహాలు ఇచ్చారు. తిరుపతి లడ్డూ తినిపించారు.. మెత్తగా నవ్వి చక్కా వచ్చేశారు! ఆఖరికి విజయ వాడ, విశాఖ మెట్రో రైలు నిర్మాణానికి కూడా పచ్చజెండా ఊపించుకోలేకపోయారు!

**పోలవరం ఉసూరు..**

30 లక్షల ఎకరాలకు పైగా సాగునీరు అందించే ప్రాజెక్టు. 7 లక్షల ఎకరాలకు పైగా కొత్త ఆయకట్టు అవకాశం. 23 లక్షల ఎకరాల స్థిరీకరణ లక్ష్యం. 28 లక్షల పైబడిన జనాభాకు తాగునీరు అందించే వీలు. 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి సావకాశం. ఇన్ని అనుకూలాంశాలు ఉండీ పోలవరం ప్రాజెక్టు ప్రాముఖ్యాన్ని కేంద్రానికి వివరించడంలో

## ఎడిటోరియల్

జగన్ ప్రభుత్వం విఫలమైంది. ఓ పక్క ఇంత ప్రాముఖ్యత లేకపోయినా కర్నాటక రాష్ట్రానికి చెందిన అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో వరాలు లభించాయి. ఈ ప్రాజెక్టుకు రూ. 5300 కోట్లు మంజూరు చేశారు. ఇటు పోలవరం ఊసే లేదు. మరెవరిది వైఫల్యం? ఇక విశాఖ కేంద్రంగా ప్రకటించిన రైల్వే జోన్ ప్రస్తావనే కేంద్ర బడ్జెట్లో లేకపోయింది. రెవెన్యూ లోటు భర్తీ నిధుల ఊసే లేదు. కేవలం విభజన చట్టంలో పేర్కొన్న హామీల మేరకు రాష్ట్రంలో కేంద్రీయ విద్యా సంస్థలకు అరకొర కేటాయింపులు మాత్రం దక్కాయి. ఇంకా గిరిజన విశ్వవిద్యాలయాలకు, విశాఖలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం, ఎనర్జీకి, ట్రిపుల్ ఐటీలకు, ఎయిమ్స్ ఆసుపత్రులకు, విశాఖ హిందూస్థాన్ షిప్ యార్డుకు, విశాఖ ఉక్కుకు కొన్ని పెట్టుబడులు దక్కినా అవన్నీ ఆంధ్ర ప్రజల ఆంకాక్షలను పూర్తిస్థాయిలో నెరవేర్చేవి కావు. ఈ మూడున్నరేళ్లలో కేంద్ర, రాష్ట్రం భాగస్వామ్యంలో జరిగిన సమావేశాల్లో ఆంధ్రా అధికారులు పకడ్బందీగా సమాధానాలు చెప్పి, నిర్దిష్టంగా నివేదికలు రూపొందించి, కచ్చితంగా కాసులు రాబట్టుకునే ప్రయత్నం చేయలేదు. పార్లమెంటులో రాష్ట్రం అవసరాలను లేవనెత్తి, విభజన హామీలను పదే పదే ప్రస్తావించి, సమస్యలను దేశం దృష్టికి తీసుకురావడంలో ఎంపీలు నిలదీసే అవకాశాలను వదిలి నీరుగారారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఎన్నోసార్లు ఢిల్లీ వెళ్లినా మన డిమాండ్లను సాధించుకోలేకపోయారు.

**మరి వీటన్నింటికీ కారణం ఏమిటి?**

రాష్ట్ర ప్రజల ప్రయోజనాలపై పేరుకుపోయిన ఉదాసీనత! మాటలతో పొద్దు పుచ్చడం తప్ప చేష్టలుడిగిపోయిన ప్రభుత్వం బలహీనత!!

# సర్వ జనామోదం కోసం గట్టి ప్రయత్నం!

**నాణానికి ఓ వైపు...**

- అంతర్జాతీయ విపణిలో దిగిరాని ముడి చమురు ధరలు
- భయపెడుతున్న ఆర్థిక మాంద్యం
- రష్యా ఉక్రెయిన్ యుద్ధం విపరిణామాలు
- విత్త లోటు జీడీపీలో 6.4 శాతం
- ప్రభుత్వ రుణ భారం రూ.142 లక్షల కోట్లు
- రూపాయి మారక విలువకు సవాళ్లు
- నెమ్మదించిన ఎగుమతుల వృద్ధి

**నాణానికి మరో వైపు...**

- ఆశాజనకంగా ఆర్థిక సర్వే అంచనాలు
- ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- కోవిడ్ నుంచి కోలుకుంటున్న కార్యకలాపాలు
- 25.9 శాతం పెరిగిన ప్రత్యక్ష పన్నుల వసూళ్లు
- గిరాకీ, మూలధన పెట్టుబడుల్లో పెరుగుదల
- నిర్మాణ, ఉపాధి రంగాల్లో పురోగతి

దేశ ఆర్థిక వ్యవస్థ అనే నాణానికి బొమ్మా, బొరుసుల్లా ఉన్న ఇలాంటి అనుకూల, ప్రతికూల అంశాల మధ్య కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే... లోక్‌సభ ఎన్నికలకు ముందు వచ్చే చిట్టచివరి పూర్తి స్థాయి బడ్జెట్ అవకాశం ఇదే అయిన నేపథ్యంలో... సర్వజనామోదం కోసం చేసిన ప్రయత్నం స్పష్టంగానే కనిపిస్తోంది. విద్యార్థులు, యువత, వేతన జీవులు, రైతులు, మహిళలు, వృద్ధులు, వెనుకబడిన తరగతులవారు... ఇలా అన్ని వర్గాల వారినీ ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. అందరికీ ఏదో విధంగా ఊరట, వెసులు బాటు కల్పించేలా కేటాయింపులు, పథకాలు, రాయితీలతో జనాకర్షక వడ్డింపులు జరిపారు.

**సమగ్ర స్వరూపం ఇదీ...**

ఏటా కేంద్ర ప్రభుత్వం రూ.35 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ ప్రవేశపెడుతోంది. ఇంత ఆదాయం ఎలా సమకూరుతుందనేది ఆసక్తికరం. గత ఏడాది కేంద్రానికి వచ్చిన ప్రతి రూపాయిలో సుమారు 18 పైసలు కార్పోరేట్ ట్యాక్సు, 17 పైసలు ఆదాయ పన్ను ఉంటాయి. ఇవి నేరు గా కేంద్ర ఖాతాలోకి జమ అవుతాయి. పరోక్ష పన్నులైన జీఎస్టీ నుంచి 18 పైసలు, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ నుంచి 7 పైసలు, కస్టమ్ డ్యూటీ నుంచి 4 పైసలు వస్తాయి. ఇవి కాకుండా నాన్ ట్యాక్సు రెవెన్యూ ఆదాయం చేరుతుంది.



ప్రభుత్వం అందించే టెలిఫోన్, గ్యాస్, పెట్రోల్, విద్యుత్ సేవలకు ఫీజు, సెస్సుల రూపంలో డబ్బు వెళుతుంది. ప్రభుత్వ సంస్థల లాభాల్లో వాటా, వివిధ ఖనిజాల అమ్మ కం, గనుల లైసెన్సు, రాయల్టీ, టోల్ గేట్, పాస్ పోర్టు, వీసాలు ఇలా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు, విదేశాలు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించినప్పుడు కూడా నిధులు జమ అవుతాయి. ప్రభుత్వ సంస్థల ఆస్తుల అమ్మకం, వాటాల విక్రయం, కొత్త కంపెనీలను ఏర్పాటు చేసి షేర్ మార్కెట్ లిస్టెడ్ కంపెనీల్లో నమోదు చేయడం ద్వారా ఆదాయం వస్తుంది. ప్రభుత్వ బాండ్ల విక్రయం, అంతర్జాతీయ సంస్థల నుంచి రుణాలు ఇలా ఆదాయం సమకూరుతుంది.

**రూ.20 లక్షల కోట్ల వ్యవ'సాయం'**

ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలు, రైతు చట్టాలపై నెలల తరబడి ఆందోళనలు జరిగిన నేపథ్యంలో ఈసారి బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి వరాలు గుప్పించారు. వ్యవసాయ రంగంలో పంట రుణాల లక్ష్యాన్ని 11 శాతం పెంచి రూ. 20 లక్షల కోట్ల నిధులు కేటాయించారు. రైతుల ఉత్పత్తుల నిల్వ కోసం మరిన్ని గిడ్డంగుల నిర్మాణం, వ్యవసాయ రంగానికి డిజిటల్ సదుపాయాలు, రుణ మార్కెటింగ్ సౌకర్యాలు, వ్యవసాయ స్టార్టప్‌ల కోసం ప్రత్యేక నిధులు, రైతు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత, పత్తి సాగు మెరుగుదల చర్యలు, ఉద్యానవన, చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహకాలు, మూడేళ్లలో కోటి మంది రైతులను సేంద్రీయ సేద్యం వైపు మళ్లించే చర్యలు, పశుపోషణ మత్స్య పాడి పరిశ్రమల రుణాలకు ప్రాధాన్యత, స్వల్పకాల పంట రుణాలను 7 శాతం వడ్డీకే అందించడం, బడుగు రైతుల కోసం తనఖా లేని రుణ పరిమితి పెంపు, ప్రత్యామ్నాయ ఎరువుల వాడ కాన్ని పెంచడానికి చర్యలు, ప్రకృతి వ్యవసాయం పెంప దం కోసం సహకారం... లాంటి అంశాలకు బడ్జెట్‌లో చోటు కల్పించారు.

**మత్స్యకారుల కోసం...**

ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పేరుతో రూ. 6000 కోట్ల పెట్టుబడి లక్ష్యంతో కొత్త పథకాన్ని తీసుకురానున్నారు.

**వేతన జీవులకు ఊరట**

మధ్య తరగతి వేతన జీవుల ఆశలకు కొత్త బడ్జెట్ జీవం పోసింది. కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని ఎంచుకునే వారికి....ప్రస్తుతం ఉన్న ఆదాయపు పన్ను రిబేటు పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచారు. కొత్త పన్ను విధానంలో స్లాబులను 6 నుంచి 5కి కుదించారు. రూ. 7 లక్షల ఆదాయం వరకు ఎలాంటి పన్ను ఉండదు. రూ.7-9 లక్షల వరకు 10 శాతం, రూ. 9 లక్షల నుంచి రూ. 12 లక్షల వరకు 15 శాతం, రూ. 12 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు 20 శాతం, రూ. 15 లక్షల ఆదాయం పైబడిన వారికి 30 శాతం పన్ను పడనుంది. ఇక పాత పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 50 వేల నుంచి రూ. 52.5 వేలకు పెంచారు.

**ఇల్లు కొనేవారికి ఊతం**

సొంతింటి కలలు కనేవారికి శుభవార్తే. పీఎం ఆవాస్ యోజనకు నిధుల కేటాయింపు పెరిగింది. కొత్తగా ఇల్లు కొనాలనుకునేవారికి, కట్టుకోవాలనుకునే వారికి ఇది మరింత ఊతమే. అంతక్రితం కేటాయింపులపై ఏకంగా 66 శాతం పెంచి 79 వేల కోట్ల రూపాయలు ఇచ్చారు.

**వయోవృద్ధులకు చేయూత**

సీనియర్ సిటిజన్స్ పొదుపు పథకంలో ఇంత వరకు రూ. 15 లక్షల వరకే పరిమితి ఉండేది. ఇప్పుడు ఆ పరిమితిని రెట్టింపు చేయడం వయోవృద్ధులకు ఊతమిచ్చే చర్యే.

**మహిళలకు కొత్త పథకం**

మహిళల కోసం కొత్తగా 'మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్'ను ప్రవేశపెట్టారు. దీని ద్వారా మహిళలు గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు డిపాజిట్ చేసుకుంటే దానిపై 7.5 శాతం స్థిర వడ్డీ ఇవ్వనున్నారు.

**పొదుపరులకు ప్రోత్సాహం**

నెల నెలా పొదుపు చేసుకునే వారికి వర్తించే మంత్లీ ఇంకమ్ స్కీము పరిమితిని సవరించారు. ఇప్పుడున్న రూ. 4.5 లక్షల నుంచి రూ. 9 లక్షలకు పరిమితిని పెంచారు. అలాగే జాయింట్ ఎక్కౌంటు విధానంలో ఇప్పుడున్న రూ. 9 లక్షల పరిమితిని రూ. 15 లక్షలకు పెంచారు. ఈ పథకంపై ప్రస్తుతం రూ. 7.1 శాతం వడ్డీ లభిస్తుంది. పోస్టాఫీసులు, బ్యాంకుల ద్వారా నెలనెలా ఎంతో కొంత దాచుకోవాలనుకునే వారికి ఇది మరింత వెసులుబాటును కలిగించనుంది.

**డిజిటల్ విద్యకు ప్రాధాన్యం**

చిన్నారులు, యువతీయువకుల కోసం నేషనల్ డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయనున్నారు. నాణ్యమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. పంచాయితీ, వార్డు స్థాయుల్లో ఫిజికల్ లైబ్రరీలకు ప్రోత్సాహం అందించడంతో పాటు నేషనల్ డిజిటల్ లైబ్రరీ సదుపాయాలను పొందేందుకు కావలసిన మౌలిక వసతులకు కూడా తోడ్పాటునిస్తారు.

**ధరలు పెరిగేవీ... తరిగేవీ...**

రాయితీలు, సుంకాల నేపథ్యంలో కొన్ని వస్తువుల ధరలు పెరగనుండగా, కొన్నింటి ధరలు తగ్గనున్నాయి. బంగారం, వెండి, ప్లాటినంతో తయారయ్యే వస్తువులు, సిగరెట్లు, టైర్లు, దిగుమతి చేసుకునే ఎలక్ట్రిక్ చిమ్నీలు, రాగి తుక్కు, రబ్బర్ లాంటి వాటి ధరలు పెరుగుతాయి. కెమేరా లెన్సులు, టీవీ పార్టులు, లిథియం అయాన్ బ్యాటరీలు, రొయ్యల ఆహార ఉత్పత్తులు, మొబైల్స్, ల్యాప్ టాప్, ఎలక్ట్రిక్ వాహనాలు, డైమండ్ తయారీ వస్తువుల ధరలు తగ్గుతాయి.

**తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు**

తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రా, తెలంగాణ ప్రజలకు ప్రయోజనం చేకూరేలా కొన్ని కేటాయింపులు జరిపారు. రెండు రాష్ట్రాల్లోని గిరిజన విశ్వవిద్యాలయాలకు రూ. 37 కోట్లు, ఏపీ సెంట్రల్ యూనివర్శిటీకి రూ. 47 కోట్లు, పెట్రోలియం యూనివర్శిటీకి రూ. 168 కోట్లు, విశాఖ స్టీల్‌ప్లాంటుకు రూ. 683 కోట్లు, మంగళగిరి, బీబీ నగర్ సహా దేశంలోని 22 ఎయిమ్స్ ఆసుపత్రులకు రూ. 6835 కోట్లు, సాలార్జంగ్ సహా అన్ని మ్యూజియాలకు రూ. 357 కోట్లు, తెలంగాణలో సింగరేణికి రూ.1650 కోట్లు, ఐఐటీ హైదరాబాద్‌కు రూ. 300 కోట్లు కేటాయించారు.

# చేనేత కళాకారుడికి కుటుంబానికి అండగా చిల్లపల్లి శ్రీనివాసరావు



**మంగళగిరి (జనస్వరం) :** జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రత్నాల చెరువు జన సైనికుల సౌజన్యంతో మంగళగిరి, రత్నాల చెరువు 6వ లైన్ లో నివసిస్తున్న చేనేత కళాకారుడు వల్లెం వీరవెంకట సత్యనారాయణ, సత్యవతి దంపతులకు జీవనోపాధి కోసం తోపుడు బండి(ట్రాలీ రిక్షా)ని అందించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రత్నాల చెరువు చెందిన చేనేత కళాకారుడు సత్యనారాయణ గారికి జీవనోపాధి కోసం తోపుడు బండినీ జనసేన కార్యాలయంలో అందించినట్లు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో చేనేత కళాకారుల పరిస్థితి ఎలా ఉందంటే అనారోగ్యం వస్తే సరైన ఆరోగ్య బీమా లేదు, సరైన పింఛన్, అలాగే ప్రమాదాస్తు చేనేత కార్మికులు చనిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే భరోసా కూడా రావట్లేదు, ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులను ఓట్ బ్యాంక్ గా చూస్తున్నారు. కార్మికులకు అందించే పథకాలు వారికి అందించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వారు చర్యలు తీసుకోవట్లేదని, ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం వారు చేనేత కళాకారులకి ఆరోగ్య భీమా, సరైన పింఛన్, పని చేయలేని స్థితిలో జీవనోపాధి కోసం ఆసరా వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేశారు. అలాగే రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధికారంలోకి వస్తుంది. చేనేత కళాకారులకు అండగా పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడు ఉంటారని తెలియజేశారు. తదనంతరం సత్యనారాయణ చిల్లపల్లి శ్రీనివాసరావుతో మాట్లాడుతూ నా పరిస్థితి మీ దృష్టికి వచ్చిన వెంటనే నా జీవనోపాధి కోసం సాయం చేయటం నాకు చాలా ఆనందంగా ఉందని, నాకు సాయం చేసిన వారందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి రావి రామ, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు (జేఎస్సార్), మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు నారాయణ, బడే సాంబశివరావు, ఎంటీఎంసీ కార్యదర్శి కామేష్, మంగళగిరి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందం మోహన్ రావు, మంగళగిరి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జొన్నాదుల పవన్ కుమార్, చల్లపల్లి యూత్ సభ్యులు మేకల చంద్రశేఖర్, రత్నాల చెరువు జనసైనికులు సీతారాం, శివ, దుర్గారావు, దుర్గాప్రసాద్, గోపి, ప్రసాద్, పవన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి.రాయవరం జనసేన పార్టీ గ్రామ కమిటీ సమావేశం



**పిఠాపురం (జనస్వరం) :** పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి మాకినీడి శేషు కుమారి పిఠాపురం మండలం పి. రాయవరం గ్రామంలో జనసేన పార్టీ గ్రామ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా నాయకులు జన సైనికులతో కలిసి అక్కడ ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి పూలమాలవేసి జై భీమ్ చెప్పి గ్రామ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ కమిటీ అంటే ఒక పదవి కాదు, ఒక బాధ్యతని గుర్తు చేసి ప్రతి ఒక్కరూ కూడా పార్టీకి సోల్జర్స్ లో పనిచేయాలని, ప్రతి జనసైనికులను నాయకులను కలుపుకొని పోయి వారికి అండగా కష్టకాలంలో బలంగా నిలబడమని వారికి సూచించారు. గ్రామ కమిటీ నియమించటం జరిగిందని గ్రామ ప్రెసిడెంట్‌గా మాదేపల్లి పద్మరాజు నియమించారు. అలాగే పిఠాపురం నియోజకవర్గం అంతా కూడా గ్రామ కమిటీ వేసి పార్టీని మరింత బలంగా చేసే విధంగా అడుగులు వేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంజనా దేవి జన్మదిన వేడుకలు

**నర్సీపట్నం (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాతృమూర్తి అంజనా దేవి జన్మదిన వేడుకలు ఆదివారం నర్సీపట్నంలో ఘనంగా జరిగాయి. నర్సీపట్నంలో అంజనా దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షులు పెనుపోతల నాగు కోశాధికారి కొత్తకోట రామ్ శేఖర్, మంత సంతోష్, సానపల్లి శ్రీకర్, పత్యాల హర్ష నర్సీపట్నం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పెదబొడ్డేపల్లి నిరాశ్రయుల వసతి గృహంలో నిరాశ్రయులకు భోజనాలు అందించారు. సాయంత్రం కేక్ కటింగ్ చేసి తదనంతరం రోడ్డు మీద నిరశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు.





## జనసైనికుని వినూత్న ప్రయత్నం - జనసేనాని అభినందన



**హైదరాబాద్, (జనస్వరం) :** 'జనవాణి – జనసేన భరోసా' కార్యక్రమం స్ఫూర్తితో పల్నాడు ప్రాంత సమస్యలు తెలుసుకొని పవన్ కళ్యాణ్ చెంతకు తీసుకొచ్చేందుకు వినూత్న కార్యక్రమం చేపట్టిన జన సైనికుడు బాలాజీని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అభినందించారు. పల్నాడు ప్రాంతంలో పల్లె పల్లె తిరుగుతూ ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించి వాటిని పవన్ కళ్యాణ్‌కి అందజేసేందుకు 'పల్నాడు ప్రజా సమస్యల పెట్టె' పేరిట కార్యక్రమం చేపట్టనున్నారు. సొంత వాహనంపై గ్రామాల్లో తిరుగుతూ ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించనున్నారు. జనసైనికుడు బాలాజీ ఆలోచన మెచ్చిన పవన్ కళ్యాణ్ అతనికి ప్రోత్సాహక నగదు, మొబైల్ ఫోన్ బహుకరించారు.

## మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ జనసైనికులు అనాధ మృతదేహానికి అంత్యక్రియలు



**గుడివాడ (జనస్వరం) :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ మందుపాడు కాలనీలో కట్ట అప్పారావు వృద్ధుడు అనారోగ్యంతో చనిపోవడంతో అక్కడ స్థానికులు గుడివాడ పట్టణ జనసైనికులకి తెలియజేయగా వెంటనే స్పందించి ఆ పెద్దాయనకు అన్నీ తామై కుల మతాలతీతంగా అంతక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే నినాదంతో నా అనే వాళ్ళు లేకపోయినా వాళ్ళకి అనాధ మృతదేహాలకు అంతిమ సంస్కారాలు చేస్తున్నామన్నారు. మనం పుట్టినప్పుడు ఎంత పవిత్రంగా జన్మిస్తామో అదేవిధంగా చివరి దశలో కూడా చనిపోయినప్పుడు అంతే పవిత్రంగా అంతక్రియలు చేయాలని మా ఆలోచన అని, మేము చేస్తున్న సేవా కార్యక్రమాల్లో పాపమో పుణ్యమో మాకు తెలియదు, ఇది భగవంతుని సేవ అనుకుంటూ చేస్తున్నామని, దయచేసి అందరూ మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. అలాగే ఎప్పుడు ఏ సహాయ కార్యక్రమాలు చేయాలన్న నాకు తోడుగా ఉంటున్న జనసైనికులకి శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మీరా షరీఫ్, అయ్యప్ప, సురేష్, చరణ్, జనసైనికులు పాల్గొన్నారు.

# నారీస్వరం

## అభివృద్ధికి దూరం - అసమర్ధ ప్రభుత్వం

అధికారంలోకి వచ్చి 4 ఏళ్ళు గడిచినా ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదో కూడా చెప్పలేని అసమర్ధత. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో కూడా చెప్పలేని అసమర్ధ మంత్రి అవాకులు చెవాకులు పేలేందుకు మాత్రం ముందు వరుసలో ఉంటారు సంబంధిత శాఖకు గాలికి వదిలేసి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి మాట తప్పిన వైనం. సినిమా టికెట్లు సామాన్యులకు అందుబాటులో ఉండడం కోసమే రేట్లు తగ్గిస్తున్నామని చెప్పి తిరుమలలో గదులను సామాన్యులకు అందనంత దూరం చేసిన పొంతన లేని తనం, ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తారీఖున నిరుద్యోగులకు వరం గా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి ఆ ఊసే ఎత్తని మడమ తిప్పే తనం. మద్యపానం నిషేధించడమే లక్ష్యంగా మద్యం రేట్లు పెంచుతున్నామని చెప్పి ఇప్పుడు ఆ మద్యమే ముఖ్య ఆదాయ వనరు గా మారింది అనేది జగమెరిగిన సత్యం. అన్నపూర్ణ గా ప్రసిద్ధి చెందిన రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసి, కౌలు రైతులను, వారి ఆత్మహత్యలను పట్టించుకోని మోసపూరిత ప్రభుత్వం రాయి, రప్పా, మన్ను, మిన్ను కాదేదీ దోపిడీకి అనర్హం. అభివృద్ధికి పాలసీలు చేయరు దోచుకునే దారుల కోసం పాలసీలు రూపొందించడం. మౌలిక సదుపాయాల కల్పన లేదు దారి తెన్ను లేదు అన్నట్లు రోడ్లన్నీ గుంతల మయం ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వసూలు చేస్తున్న చెత్త ప్రభుత్వం విద్యుత్తు సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు టాప్ అప్ చార్జీల పేరిట, వసూలు చేస్తూ, విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచిన సామాన్యులకు భారం పెంచిన నూతన విద్యా విధానం అంటూ పేదలకు అందుబాటులో ప్రభుత్వ పాఠశాలలు లేకుండా మూసి వేసి, విద్యార్థుల ను ఇబ్బంది పెట్టడం తప్ప చేసిన మంచి ఏముంది. ఫీజు రీ ఎంబర్స్మెంట్ లేదు, విదేశీ విద్యా స్కీముకి పేరు మార్చి ప్రచార ఆర్భాటమే కానీ నిధులు మంజూరు ఉండదు ప్రకృతి వనరులను సర్వ నాశనం కొండలు పిండి చేస్తూ, అడవులను నరికేస్తూ, మడ అడవులు ధ్వంసం కోర్టు చేత తిట్లు తినటం, రిషి కొండను తొలిచి విధ్వంసం కప్పి పుచ్చుకునేందుకు గ్రీన్ పరి చేంత అవివేకం పరిశ్రమలలో కాలుష్య నివారణలు చర్యలు లేవు, ప్రమాద నివారణ, పరిశ్రమలకు స్థితిగతులకు సమీక్షించుకునే ఆడిట్ లేదు. గ్రామ పంచాయతీల నిధులు, ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మళ్లించి నవరత్నాల పేరిట మోసం చేయటం, స్కూల్స్, ప్రభుత్వ భవనాలకు, జాతీయ జెండా, జాతిపిత విగ్రహాలకు పార్టీ రంగులు వేసి న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే మార్చటం ప్రజాధనం దుర్వినియోగం తప్ప ఒరిగింది ఏమి లేదు. దిక్కు, దెస లేని దిశ చట్టం, కేంద్రం రెండుసార్లు తిప్పి పంపినా, ఆమోదం లేకపో యినా రాష్ట్ర ప్రభుత్వం దాన్నే చట్టంగా ప్రచారం. మహిళపై అత్యాచారాలు, అఘాయిత్యాల కేసుల్లో ఏపీ మొదటి 10 స్థానాల్లో ఉన్నా నిమ్మకు నీరెత్తి నట్లు మౌనంగా ఉన్న ప్రభుత్వం "గన్ కంటే ముందు జగన్ వస్తాడని" ప్రగల్భాలు అత్యాచారాలపై ప్రశ్నిస్తే తల్లిదండ్రుల పెంపకం ప్రస్తావించే మహిళ మంత్రులు. రక్షణకలిపించని అధికారం, భాదితులకు న్యాయం చేయని చట్టం చేసి ప్రచారం తప్ప పైసా ఉపయోగం లేదు. సొంత ఇంటి కల కన్న ప్రజలకు కడకండ్లు ఈ జగనన్న ఇళ్లు. స్థలం సేకరించటం, స్థలం కేటాయించటం, నిర్మాణానికి నిబంధనలు, నిర్మించాలని ఒత్తిడులు లోప భూయిష్ట విధానాలు వెరసి జనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లుగా మారి పోయింది. ఇక అప్పులు చేయటంలో కనిపించే అభివృది గ్రాఫ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటంలో కనిపించదు. ఏడాదిలో చేయాల్సిన అప్పును ఆరు నెలల్లో చేసేసి. వచ్చే ఆరు నెలలు అదనపు అప్పుల కోసం కేంద్రాన్ని అడగటమో, ఆస్తులు అమ్మటమో తాకట్టు పెట్టటమో చేయాలి. ఇదేమిటి అని ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలు చేస్తారు తప్ప సరైన సమాధానం చెప్పలేని సమర్ధ ప్రభుత్వం, ప్రభుత్వంలో పదవులు అనుభవిస్తున్న మంత్రులు. చేసిన అభివృద్ధి ఉంటే చెప్పగలరు చేయని,అడ్రెస్ లేని పనిని చెప్పలేక ఈ పాట్లు, అధిష్టానం మెప్పుకోసం చేసే సర్కస్ ఫీట్లు. ఈ లాంటి దుస్థితిలోకి వెళ్లిపో యిన రాష్ట్రాన్ని దేవుడే కాపాడాలి.

\- నారీస్వరం

## పల్లె పల్లెకు జనసేన



**చోడవరం (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ విజయమే లక్ష్యంగా, ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకొనుటకు, వాటి పరిష్కారానికి కృషి సల్పుటకు, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశంతో నియోజకవర్గ ఇం చార్జి పీవీఎస్ఎన్ రాజుచే పల్లె పల్లెకు జనసేన కార్యక్రమం ప్రారంభిం చబడింది. తొలుత చోడవరం పట్టణంలో గల స్వయంభు వినాయక గుడిలో, తదుపరి లక్కవరం గ్రామంలో గల ఈశ్వరుని ఆలయంలో పవన్ కళ్యాణ్ పేరిట ప్రత్యేకపూజలు చేసి, కరపత్రిక ఆవిష్కరణ చేయుట జరిగింది. తదుపరి లక్కవరం గ్రామంలో గల పలు కుటుంబాలను రాజు నేరుగా కలిసి జనసేన పార్టీకి మద్దతు పలకాల్సిందిగా అధికారం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించే బాధ్యతను తీసుకుంటామని వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చోడవరం అధికార ప్రతినిధి బొబ్బిలి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గూనూరు మూలు నాయుడు, మైచర్ల నాయుడు, డి యస్ నాయుడు, పట్టణ అధ్యక్షులు కర్రి రమేష్, నవర సరోజిని, ముఖ్య నాయకులు గూనూరు సూర్యనారాయణ, రావడ గణేష్, పరవాడ దొరబాబు, కేసరపూడి శివాజీ, తుమ్మపాల రమేష్, సుంకర చరణ్, ఎడ్ల రామమూర్తి, దొండ సాయి, మంగ శ్రీనివాసరావు, దేవరపల్లి శంకర్, సన్యాసినాయుడు, బాలాజీ, దేవుడు నాయుడు, అప్పల నాయుడు, ముద్దుర్తి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## భూములు రీ సర్వే వేగవంతం చేయాలి

### జనసేన నాయకుల డిమాండ్



**చీపురుపల్లి (జనస్వరం) :** ఈ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 2600కోట్లు రూపా యలు ప్రజధనాన్ని వెచ్చించి భూములు రీ సర్వే చెయ్యడానికి పూనుకొంది. ఇప్పటికే సుమారు ఒక్క సంత్సరం కాలం గడుస్తున్నా ఇప్పటివరకు రైతులకు ఏవిధమైన ఫలితం లేకుండా పోయింది. భూములు రీసర్వే జరిగే గ్రామాల్లో డ్రోన్ సర్వే మాత్రమే చేసి భూములు రీసర్వే చేసినట్టు రైతులకు ఉపయోగం ఎదో జరిగినట్టు ఈ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని చీపురుపల్లి జనసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం సదరు భూములు రీసర్వే పారదర్శకంగా జరగటంలేదు భూములు రీసర్వే పూర్తి చేసిన గ్రామాల్లో రైతులకు ఎటువంటి మేలు జరగలేదన్నారు. రీసర్వేకి ముందు ఉండే సమస్యలు ఉత్పనం అవుతున్నాయి. సుమారు 2600కోట్ల రూపాయిలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధ నాన్ని వృధా చేస్తుంది. ఇప్పటికైనా రైతులుకు మేలు చేసే ఈ భూములు రీసర్వే ఉపయోగం అయ్యేలా జనసేన పార్టీ తరుపున తుమ్మగంటి సూరినాయుడు, అడ్డాల రామచంద్ర రాజు, దమరసింగి ఆదినారాయన, సిగ తవిటినాయుడు, దనాన్న యేసు బాబు,సిగ రమణ, పాండ్రంకి రమణ, తదితరులు ఖండించారు.

## నిరుపేద కుటుంబానికి జనసేన తోడ్పాటు

### వినుతా కోట



**శ్రీకాళహస్తి (జనస్వరం) :** రేణిగుంట పట్టణంలోని రామకృష్ణా పురంకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మరాఠీ శీను ఇటీ వల గుండె జబ్బుతో మర ణించడం జరిగింది. గర్భవతి అయిన అతని భార్యమరాఠీ మీనని ఇంచార్జ్ వినుతా కోట వారి ఇంటికి వెళ్లి పరామర్శించి 2 నెలలకి సరిపడా బియ్యం బస్తా, నిత్యావసర వస్తువుల, కూరగాయలు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఏ అవసరం ఉన్న జనసేన అండగా ఉంటుందని బరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ, భాగ్యలక్ష్మి, త్యాగరాజులు, రాజా రాయల్, జ్యోతి కుమార్, నాథముని, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగి వేశారిపోయారు

### అనంత జిల్లా జనసేన నాయకులు




**అనంతపురం (జనస్వరం) :** జనసేన పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు మూడవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి. వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సప్తగిరి సర్కిల్ లోని పార్టీ కార్యాలయంలో టి.సి.వరుణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు చిలకం మధుసూదన్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 10వ తేదీ నుండి 28వ తేదీ వరకు మూడో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. బలమైన స్ఫూర్తితో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. క్రియాశీలక సభ్యులే జనసేన సారథులని.. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో సముచిత స్థానం ఉంటుందన్నారు. వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగి వేశారిపోయారని.. చిత్తశుద్ధి నిజాయితీ కలిగిన పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే జనసేన వైపు చూస్తున్నారన్నారు. కావున ప్రతి జనసైనికుడు పార్టీ విధివిధానాలను.. అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజలకు వివరించి క్రియాశీలక సభ్యత్వాలను అత్యధిక సంఖ్యలో నమోదు చేయాలని కోరారు.

రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శిలు భవాని రవికుమార్, రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, తాడిపత్రి ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, రాయ లసీమ ప్రాంతీయ కమిటీ మహిళా సభ్యులు పసుపు లేటి పద్మావతి, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జనసేన పార్టీలో ముస్లిం సోదరులకు ప్రత్యేక గుర్తింపు ఉంది

### గునుకుల కిషోర్



**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీలో ముస్లిం సోదరులకు ప్రత్యేక గుర్తింపు ఉందని జనసేన నాయకులు గునుకుల కిషోర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ వారి అభిమానాన్ని పార్టీకి మద్దతు మార్చి గాజు గ్లాస్‌కి ఓటు వేయిద్దాం అంటూ స్థానిక 48వ డివిజన్ కార్యకర్తలు షాజహాన్, ప్రతాప్ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తల ఆత్మీయ పలకరింపు ఏడవ రోజులో భాగంగా వారి కుటుంబ సభ్యుల మద్దతు తీసుకొని స్థానిక ఇరుగు పొరుగు వారికి జనసేన డోర్ టు డోర్ ప్రచారం చేయడం జరిగింది. పలువురు ముస్లిం కుటుంబాలు ఈసారి జనసేనకు మద్దతు ఇస్తామంటూ సంతోషంగా పలకరించారు. ముస్లిం పేద కుటుంబాలకు ఇస్తున్న షాదీ తోఫా, పేద విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్లు జాప్యం చేసి వారిని లెక్క పెట్టడం లేదు ఈ వైసీపీ ప్రభుత్వం. రాష్ట్ర అభివృద్ధి లేక వివిధ భాగాలకు చెందిన నిధులను మళ్లింపులో భాగంగానే ఇటువంటి అవస్థల కు గురి కావాల్సి వస్తుంది. వైసీపీ నేతలు తమ సొంత నిధులను ఇస్తున్నట్లుగా ఓటు వేసి గెలిపించిన ప్రజలు నిలదీయాల్సిన పరిస్థితి వస్తుంది.. రాష్ట్ర అభివృద్ధి జరిగి అన్ని వర్గాల వారు సమాన ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే ఈసారి పవన్ కళ్యాణ్‌కి అవకాశం ఇచ్చి జనసేనను గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ గౌడ్, షాజహాన్, ప్రతాప్, కంతర్ణబాయ్, అమీన్, మౌనేష్, హేమచంద్ర, అలేఖ్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు, ప్రభుత్వ పథకాలు అకారణంగా తీసివేస్తున్నారు



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ గత ఎనిమిది రోజులుగా జనసేన కార్యకర్తల ఆత్మీయ పలకరింపులో భాగంగా స్థానిక 29వ డివిజన్ నందు ఖలీల్ బాయ్‌ని కలిసి వారి కుటుంబ సభ్యుల మద్దతు కోరుతూ ఇరుగుపొరుగు వారిని జనసేనపార్టీకి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీని ముందుండి నడిపిన గాంధీనగర్ వాసులకు అభినందనలు తెలిపారు. చెత్త సేకరించే బండ్లు రెండు వారాలకు ఒకసారి వస్తున్నాయి, డ్రైనేజి కాలవలు వ్యర్థాలతో పొంగి పొర్లుతున్నాయి ప్రజాధనంతో నిర్మించిన పార్కు నిర్వహణ లోపంతో పాడుబడిపోతుంది. ఒక్కసారి ప్రభుత్వ పథకాలు ఎత్తి వేస్తే ఎన్ని అర్హత పత్రాలు చూపినా మళ్ళీ తిరిగి ఇచ్చే పరిస్థితి లేదన్నారు. వైసిపి వైఫల్యాల గురైన ప్రజలు ఆలోచించి ఈ సారి మూడవ ప్రత్యామ్యానికి అవకాశం ఇవ్వాలని జనసేనపార్టీ గాజు గ్లాసుకి అవకాశం ఇస్తే జనసేన నాయకులు అభివృద్ధి పథంలో నడిపించగలరని పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు పని చేసే మా నాయకులు ప్రజలకు సుపరిపాలన అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్‌తో పాటు ఖలీల్ భాయ్, నారాయణ, భాను, ఇంతియాజ్, ప్రశాంత్ గౌడ్, ప్రసన్న, హేమచంద్ర యాదవ్, అలేక్, మౌనిష్ తరుణ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలు ఫోన్ ట్యాపింగ్ అంటుంటే హోంమంత్రి నిద్రపోతున్నారా?



### కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 263వ రోజున 53వ డివిజన్లో వెంకటేశ్వరపురం విజయ పాల డెయిరీ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేస్తుంటే సమగ్ర దర్యాప్తు జరపాల్సిన రాష్ట్ర హోంమంత్రి నిద్ర పోతున్నారా అని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేల పైనే నమ్మకం లేక నిఘా ఉంచిన ఈ ప్రభుత్వం, ప్రతిపక్షాలపై ఇంకే స్థాయి కుట్రపూరిత చర్యలకు పాల్పడుతుందోనన్న అనుమానాలు ఉన్నాయన్నారు. ప్రజల స్వేచ్ఛను హరించేలా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై బాహాటంగా మాట్లాడిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఫోన్ ట్యాపింగ్ అంశంతో పాటు తన ప్రాణానికే హాని ఉందని ఆందోళన వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి లకు భద్రత కల్పించాల్సిన బాధ్యతను తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గుర్తు చేసే పరిస్థితిలో ఈ రాష్ట్ర హోంమంత్రి ఉన్నారంటే ప్రభుత్వంలో వారి పాత్ర సీఎం జగన్ రెడ్డి చేతిలో కీలుబొమ్మలా ఎలా మారిపోయి ఉందో తెలుస్తోందన్నారు. ఇప్పటికైనా వారు బుద్ధి తెచ్చుకుని ఎమ్మెల్యేల భద్రతపై దృష్టి పెట్టి వారు చేసిన ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై అత్యున్నత దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ జనసైనికుడికి ఆర్థిక సాయం

**ప్రకాశం (జనస్వరం) :** మద్దిపాడు మండలం, పెద్ద కొత్తపల్లి ఎస్సీ కాలనీకి చెందిన జనసేన పార్టీ కార్యకర్తకి ఆక్సిడెంట్ జరిగింది. అతనికి రెండు సర్జరీలు చెయ్యాల్సి రాగా ఆరోగ్యశ్రీ వర్తించదని వైద్యులు తెలిపారు.

కుటుంబ సభ్యులు ఆర్థికంగా పేదవారు కావటంతో తెలిసిన వెంటనే స్పందించిన స్థానిక నాయకులు. ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు కందుకూరు బాబు, మద్దిపాడు మండల అధ్యక్షులు నున్నా బాలసుబ్రమణ్యం, అంగల కుర్తి నరసింహారావు, పొన్నం అయ్యప్ప కలిసి చికిత్స నిమిత్తం రూ.15000 రాష్ట్ర జనసేన అధికార ప్రతినిధి రాయపాటి అరుణ చేతుల మీదుగా అందించారు.



# చీకటి జీవో నెం.1ని రద్దు చేయాలి




**- వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన**

**- పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు**

**ఏలూరు (జనస్వరం) :** రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను ర్యాలీ సభా స్వాతంత్రాలను హరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ జీవో నెం.1ని రద్దు చేయాలని కోరుతూ ఏలూరులోని గాంధీ మైదానంలో వామపక్షాల నాయకులతో కలిసి నిరశన కార్యక్రమంలో రెడ్డి అప్పల నాయుడు పాల్గొన్నారు. నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ప్రజా ప్రజాస్వామ్యాన్ని, ప్రజా వర్గాన్ని, మేధావి వర్గాన్ని ప్రతిపక్షాల గొంతును నొక్కాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకు వచ్చిన జీవో నెం.1ని రద్దు చేయాలని, మరి మహాత్మా గాంధీ తనకు మంచి బుద్ధిని ప్రసాదించాలని, ఇక్కడ అఖిలపక్షంతో ఆందోళన చేస్తున్నప్పటికీ ఒక దున్న పోతు మీద వర్షం పడ్డట్టుగా ఈ ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నాడు గానీ ప్రజల శ్రేయస్సు గానీ, ప్రజా సంఘాల శ్రేయస్సును గాని, ప్రజలకు స్వేచ్ఛనిచ్చే పరిస్థితి గానీ రాజ్యాంగ హక్కులను హరించే విధంగా ఈ జీవో నెం.1ని తీసుకొచ్చారు. ఇప్పటికైనా కోర్టు మొట్టకాల వేస్తున్నప్పటికీ ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని జీవో నెం.1ని రద్దు చేయాలని కోరుతూ జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేని పక్షంలో అఖిలపక్షంతో కలిసి ఉధృతమైన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్ళా శ్రీనివాస్, కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, ఉపాధ్యక్షులు గుబ్బల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కావూరి వాణిశ్రీ, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, కుర్మా సరళ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జన సేన రవి, కోశాధికారి పైడి లక్ష్మణరావు, నాయ కులు నిమ్మల శ్రీనివాసరావు, రెడ్డి గౌరీ శంకర్, బోండా రాము నాయుడు, వీరంకి పండు, అధత్ర సురేష్,బుద్ధా నాగేశ్వరరావు, వేముల బాలు వీర మహిళలు కోలా సుజాత, జొన్నలగడ్డ సుజాత, తుమ్మపాల ఉమాదుర్గ, ప్రియా రాణి, దుర్గా బి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి మూడో ప్రత్యామ్నాయం కావాలి

### గునుకుల కిషోర్



**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో పదవ డివిజన్ స్థానిక జనసేన కార్యకర్త హేమచంద్ర యాదవ్ ఇంటి వద్ద జనసేన పార్టీ ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు రెండు పార్టీలకు అవకాశం ఇచ్చి మోసపోయారు, ఇబ్బందులకు గురి అవుతున్నారు. మూడవ ప్రత్యామ్నాయం ఎదగాల్సిన అవసరం ఉందని సమాజ శ్రేయస్సును కాంక్షించే సుదీర్ఘ ఆలోచనలు కలిగిన పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలుగా తగిన వ్యక్తి. ఒకసారి అవకాశం ఇచ్చి జనసేన పార్టీని గాజు గ్లాసుకు ఓటు వేసి గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు. పాతిక సంవత్సరాల మన బిడ్డల బంగారు భవిష్యత్తుకు, రాష్ట్ర ప్రగతి కై అడుగులు వేస్తున్న పవన్ కళ్యాణ్‌ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్‌తో పాటు హేమచంద్రయాదవ్, కంతర్, అమీన్, ప్రశాంత్ గౌడ్, మౌనిష్, హరి, షాజహాన్, ప్రసన్న, చిన్న రాజా, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనతోనే మహిళల అభివృద్ధి, సాధికారత

### గుంటూరు జనసేన వీర మహిళలు



**గుంటూరు (జనస్వరం) :** జనసేన పార్టీతోనే రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, మహిళా సాధికారత సాధ్యమని గుంటూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షురాలు బిట్రగుంట మల్లిక అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని జనసేన పార్టీ పొన్నూరు నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం జనసేన మహిళా విభాగం ఆధ్వర్యంలో వీర మహిళల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గుంటూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షురాలు బిట్రగుంట మల్లిక ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, అడుగడుగునా మహిళలపై అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని ఆమె దుయ్యబట్టారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళకు అండగా ఉండే విధంగా వీర మహిళలు గ్రామస్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేయాలని, రానున్న ఎన్నికలలో జనసేన పార్టీని అధికారంలో తెచ్చి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి పీఠం అధిష్టించే విధంగా వీర మహిళలు కృషి చేసి పార్టీ గెలుపులో భాగస్వాములు కావాలని బిట్రగుంట మల్లిక పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మహిళా విభాగం నేతలు రావి రమ, బడే కోమలి, సోమరాతు అనురాధ, పోకల కమల, వీర మహిళలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## గాయపడిన జనసైనికులకు ఆర్థిక సాయం

**కడప (జనస్వరం) :** రాజుపాలెం మండలం కొండమోడు గ్రామం వీరమ్మ కాలనీలో జనసేన పార్టీ నాయకులు బొర్రా అప్పారావు ప్రమాదంలో దెబ్బతిన్న మల్లికార్జునకు రూ.10000లు ఆర్థికసాయం అందజేశారు. అలాగే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న అనంతరవమ్మకి రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ పర్యటనలో రాజుపాలెం మండలం అధ్యక్షుడు తోట రసయ్య, ఉపాధ్యక్షుడు హనుమంతరావు, మండల కార్యదర్శి తమ్మిశెట్టి మహేష్, మండల కార్యదర్శి కంభంపాటి ప్రసాద్ రావు, గ్రామ అధ్యక్షుడు శ్రీను, భాషా, జానీ గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.



## పెచ్చేటి సత్యనారాయణ కుటుంబానికి అండగా జనసేన పార్టీ



**ఆచంట (జనస్వరం) :** ఆచంట మండలం వేమవరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కంసాల వారి చెరువు గట్టు దగ్గర నివాసం ఉంటున్న పెచ్చేటి సత్యనారాయణ తాటకిల్లు శనివారం తెల్లవారుజామున ఎలక్ట్రికల్ షార్ట్ సెక్యూరిటీ కారణంగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైపోయింది. సామాన్లు ఏవి తీసుకోలేని విధంగా మొత్తం కాలిపోయాయి. ఇది తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు, ఆచంట నియోజకవర్గ ఇన్చార్జ్ చేగొండి ప్రకాష్, బియ్యం, కూరగాయలు, వంట సామాన్లు, బట్టలు, దుప్పట్లు జనసేన పార్టీ తరపున సత్యనారాయణ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఆచంట మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ శ్రీనివాస్, మాట్లాడుతూ తక్షణం ప్రభుత్వం వెంటనే పేచ్చేటి సత్యనారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని, ఇల్లు స్థలం, ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

## దయనేడు గ్రామంలో జనసేన శ్రమదానం



**శ్రీకాళహస్తి (జనస్వరం) :** శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం దయనేడు గ్రామానికి బస్సు సౌకర్యం లేదని గ్రామస్థులు జనసేన పార్టీ దృష్టికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా KNOW MY CONSTITUENCY కార్యక్రమంలో భాగంగా పర్యటించినప్పుడు తెలిపారు. ఆ గ్రామం కి వెళ్ళే దారి గుంతలమయం అయినందున బస్ రాకపోకలకు నిలిపివేయడం జరిగింది. అధికారుల దృష్టికి జనసేన పార్టీ తీసుకుని వెళ్ళినా జిల్లా కలెక్టర్, మండల అధికారులు స్పందించక పోవడంతో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు నియోజకవర్గ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో శ్రమదానం చేసి కలవకుంట నుండి దయనేడుకు వెళ్లే 2 కి.మీ రోడ్డులో ఉన్న గుంతలను పూడ్చి బాగుచేయడం జరుగుతుందన్నారు. రోడ్డుకు ఇరువైపులా అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పాల గోపి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు భవాని శంకర్, నాయకులు రవి కుమార్ రెడ్డి, నితీష్ కుమార్, గణేష్, గాంధీ, బాలాజీ, కాటేశ్, వెంకటరమణ, గిరీష్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహా స్వామి సేవలో జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు



**నకరికల్లు, (జనస్వరం) :** గ్రామంలోని వేంచేసియున్న స్వయంభు చెంచులక్ష్మి ఆదిలక్ష్మి సమేత లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానాన్ని నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు సందర్శించి స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం స్వామివారి 10వ వార్షికోత్సవ సందర్భంగా ఆరవ తారీకు జరుగు అన్న సంతర్పణ కార్యక్రమానికి రూ.25000 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగరికల్లు మండల పార్టీ అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మీ, నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి, నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, నకరికల్లు మండలం జాయింట్ సెక్రెటరీ సతికల ఏడుకొండలు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, సత్తెనపల్లి నియోజకవర్గం 7 వాడు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, సత్తెనపల్లి రూలర్ మండలం అధ్యక్షుడు నాదెళ్ల నాగేశ్వరరావు, ముప్పాళ్ళ మండల అధ్యక్షుడు సిరిగిరి పవన్ కుమార్, రాజుపాలెం మండల అధ్యక్షుడు తోట నరసయ్య, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడు బత్తుల కేశవ, రాం కిట్టయ్య, మురళి, షేక్ జానీ పీర్, షేక్ సైదా, పెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణాల పరిశీలన

**నర్సీపట్నం (జనస్వరం) :** నర్సీపట్నం మున్సిపాలిటీ 9వ వార్డులో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణాలను ఆ వార్డు జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య సోమవారం పరిశీలించారు. ఆర్థిక సంఘం నిధులతో మంజూరైన ఈ రోడ్ల నిర్మాణాలు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సౌజన్య రోడ్డు నిర్మాణాలను పరిశీలించడంతో పాటు రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ ఉన్నారు.



## వైసీపీ కుట్రపూరితంగా జనసేన జండా దిమ్మె ధ్వంసం కోర్టుకి హాజరయిన జనసేన నాయకులు



**జగ్గయ్యపేట (జనస్వరం) :** 2022 సెప్టెంబర్ నెలలో జగ్గయ్యపేట నియోజక వర్గ జనసైనికుల ఆధ్వర్యంలో తలపెట్టిన జనసేన జండా దిమ్మె ఆవిష్కరణ కార్యక్రమాన్ని అధికార పార్టీ నాయకులు కుట్రపూరితంగా ధ్వంసం చేసిన ఘటనలో భాగంగా ప్రశ్నించిన జనసైనికుల మీద అక్రమంగా పెట్టిన కేసులో భాగంగా నేడు జగ్గయ్యపేట పట్టణంలో గల స్థానిక జూనియర్ సివిల్ కోర్టు నందు మొదటి వాయిదాకు హాజరైయ్యారు.

## పెన్నా నీటి వరద రాకుండా రక్షణ గోడ కట్టించండయ్యా..!



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 260వ రోజున 54వ డివిజన్లో వెంకటేశ్వరపురం భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద ఈ ప్రాంత ప్రజలు వరదల సమయంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పెన్నా నదికి వరద పోటెత్తే సమయంలో తమ నివాసాలు నిండా మునుగుతున్నాయని, గత ఎన్నికల ముందు ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని, నదికి రక్షణ గోడ కట్టించి వరద తాకకుండా చూస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తాను జలవనరుల శాఖకే మంత్రిగా ఉండి కూడా తమ సమస్యకు పరిష్కారం చూపలేదని, తీరా పదవి పోయాక శంఖుస్థాపన డ్రామా ఆడారని తెలిపారు. సమస్యను విన్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ తాను వైసీపీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ లాగా మాయ మాటలు చెప్పే వ్యక్తిని కాదని, మోసపూరిత చర్యలు తనకు తెలియవని, నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో గెలిచేది తామేనని, ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే స్థాయిలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మూడు కాలువల బినామీ కాంట్రాక్టుల మీద పెట్టిన శ్రద్ధ సోమశిల రిజర్వాయర్ రివిట్మెంట్, పెన్నా నది రివిట్మెంట్ గోడల మీద పెట్టలేదని, 30 కోట్లు కూడా కాని కాలువ గోడకు 110 కోట్లు బినామీ పేరుతో నొక్కే అవకాశం కల్పించుకుని ప్రజలకు ఉపయోగపడే నిజమైన పనులను గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు తదేకం ఫౌండేషన్, జనసేన నాయకులు గృహ నిర్మాణం



**రాజమండ్రి (జనస్వరం) :** సాటిలైట్ సిటీ గ్రామంలో అగ్ని ప్రమాద బాధి తులకు తదేకం ఫౌండేషన్ మరియు జనసేన పార్టీ నాయకులు గృహ నిర్మాణం చేసిన స్థానిక జనసైనికులు సహకరించారు. జనసేనపార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ చేతుల మీదుగా గృహప్రవేశం చేయడం జరిగింది. అనంతరం జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ సమ క్షంలో వందమంది యువతీ యువకులు జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ పేదవాడి కంట కన్నీరు తుడవడానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని రాష్ట్ర అభివృద్ధి పవన్ కళ్యాణ్ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి నగర అధ్యక్షులు వై శ్రీను, రాజమండ్రి రూరల్ మండల అధ్యక్షులు చప్పా చిన్నారావు, జాము సత్య నారాయణ, భాష, మట్టపర్తి నాగరాజు, సాటిలైట్ సిటీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి అబద్దాలు ఆడుతున్నారు




**- రెడ్డి అప్పలనాయుడు ఆగ్రహం**

**ఏలూరు (జనస్వరం) :** పల్నాడు జిల్లా వినుకొండ సభలో జగన్మోహన్ రెడ్డి అబద్దాలు ఆడుతున్నారని రెడ్డి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేసి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అబద్ధాలు ఆడటానికి ఏమాత్రం వెనుకాడటం లేదన్నారు. 2019 ఎలక్షన్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ముద్దులు పెట్టి ఆకట్టుకొని అధికారంలోకి వచ్చారని, వచ్చిన తర్వాత అన్ని వర్గాలను ఏ విధంగా ఈ 44 నెలల పాలనలో మోసం చేశాయో మనం చూస్తూనే ఉన్నామన్నారు. నిన్న పల్నా డు జిల్లాలో జరిగిన జగనన్న చేదోడు కార్యక్ర మంలో అబద్ధాలు ఆడుతున్నారని, నా ఎస్సీ సోదరు లు, నా ఎస్టీ సోదరులు, నా ముస్లిం మైనార్టీ సోద రులు, నా బీసీ సోదరులు అంటూనే అన్ని వర్గాలకి గుండు కొట్టిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే జగన్ మోహన్ రెడ్డిగా చరిత్రలు నిలిచిపోయారని ధ్వజమెత్తారు. ఈ రోజున ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనా రిటీ కార్పొరేషన్ల ను పూర్తిగా నిర్వీర్యం చేసి తుంగలో తొక్కిన ఘనత కూడా జగన్ మోహన్‌ది అన్నారు. విదేశీ చదువులు చదువుకునే స్తోమత లేదు. పెళ్లి కానుకలు ఇచ్చే పరిస్థితి లేదు.ఎవరైనా మరణిస్తే అప్పట్లో చంద్రన్న బీమా ఉండేది. మరీ ఈ రోజున ఈ దొంగ ముఖ్యమంత్రి ఆ భీమా లను తీసివేసి ఈరోజు అన్ని రకాలుగా ప్రజలను వంచి స్తున్నారు. వినుకొండ బహిరంగ సభలో ఇంకా మోసం చేయాలని చూస్తున్నారు.. బీసీలను, ఎస్సీ లను, ఎస్టీలను, మైనార్టీలను ఇంకా మోసం చేయా లి.. దగా చేయాలి. వాళ్లను బతకనిచ్చే పరిస్థితి లేదు. కార్పొరేషన్‌లో పనిచేసే వాళ్ళకు జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేదుకానీ ఇంకా ఈ జగనన్న చేదోడు పథకం ఇవ్వడానికి ఏ విధంగా హామీ ఇస్తున్నావని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించారు? ఇవన్నీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. వాళ్ళు వాళ్ళ భవిష్యత్తు గురించి ఆలోచన చేస్తున్నారు..ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి పవన్ కళ్యాణ్ పేరు ఎత్తే నైతిక హక్కులు లేదన్నారు. సొంత బాబాయిని హతమార్చిన వాళ్లను కొమ్ముకాస్తూ వెనకేసుకొచ్చి సిబిఐ తేట తెల్లం చేస్తుందని, ఈ బాగోతాలు అన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి అబద్దాలు ఆడుతున్నారని, ముఖ్యమంత్రి చెప్పే అబద్ధాలు ఎన్నో రోజులు చెల్లుబాటు కాదని ఇప్పటికైనా నిజాయితీగా మాట్లాడాలని నిజాయితీ గల పరిపాలన అందించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని ఇంటికి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని, మంచి పరిపాలన అందించాలని, లేని పక్షంలో ప్రజలే మిమ్మల్ని తరిమి తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఈ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, మహిళ కమిటీ టూ టౌన్ ప్రధాన కార్యదర్శి తుమ్మపాల ఉమాదుర్గ నాయకులు నాని తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు దగ్గర పడేసరికి శంకుస్థాపనలు ఊపందుకున్నాయి

**గునుకుల కిషోర్**

**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో మినీ బైపాస్ జ్యోతిరావులే బొమ్మ వద్ద నుంచి బాలాజీ నగర్ మెయిన్ రోడ్డు మీదగా సంక్రాంతి సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన కాంట్రాక్టుల తాలూకు బకాయిలు చెల్లించక రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టులు అంటేనే భయపడే పరిస్థితుల్లో దేని నుంచి నిధులు మళ్లించి వైసిపి నాయకులకు కొత్త కాంట్రాక్టులు కట్టబెడుతున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పవన్ కళ్యాణ్ నిర్ణయం ఏదైనా ఒకసారి జనసేనకు అవకాశం ఇవ్వండి. రాష్ట్ర ప్రజల కోసం ఆచి తూచి అడుగులు వేస్తున్న మా నాయకుడు పవన్ కళ్యాణ్‌కి ఈ సారి ఒక అవకాశం ఇచ్చి గాజు గ్లాస్‌కి ఓటు వేయండి. ఉదయం లేచిన వద్ద నుంచి ప్రతిపక్షాలపై నోరు పారేసుకుని అడ్డగోలుగా మాట్లాడడం తప్పిస్తే వైసిపి ప్రభుత్వం సాధించింది ఏమీ లేదు. రాష్ట్రంలో శంకుస్థాపనలు ఊపందుకున్నాయి. ఎన్నికలు దగ్గర పడటంతో కనీసం జీతాలు కూడా ఇవ్వలేని ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు శంకుస్థాపన చేపడుతుంది. గత ప్రభుత్వం లో చేసిన కాంట్రాక్ట్ తాలూకు మొత్తమే చెల్లించలేక, రాష్ట్ర ప్రభుత్వం తరపున కాంట్రాక్టు చేయాలంటే భయపడే పరిస్థితులలో ఏ నిధులను మళ్లించి వైసీపీ నాయకులకు కాంట్రాక్టులు కట్టబెట్టారు చెప్పాల్సిన పరిస్థితి ఉంది. వేల కోట్ల రూపాయల ప్రజాధనం గ్రావెల్, ఇసుక, అక్రమ లేఔట్ రూపంలో నాయకులు కోట్లకు పడగలెత్తుతున్నారు. విద్య వైద్య రంగాలు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో చేసుకొని మెరుగైన విద్య వైద్యం పూర్తిగా అందజేసే విధంగా చర్యలు చేపట్టాలి, ఎవరి ఆసరాతో చేపట్టడం సరికాదు. రెండు రోజులుగా జనసేన కార్యకర్తలు ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారు బంధుమిత్రులని సంప్రదించి ఈ సారి జనసేన పార్టీకి ఓటు వేసే విధంగా మద్దతు కోరుతున్నారు. కోట్లాదిమంది అభిమానులు ఉన్న పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఓటును బూతు దాకా తీసుకెళ్ళే విధంగా అధినేత నిర్ణయం ఏదైనా కూడా దానిని అనుసరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల, ప్రశాంత్ గౌడ్, అమీన్, హేమంత్ యాదవ్, చిన్న రాజా, వయ.ర్షన్, తరుణ్, మౌనిష్, ప్రసన్న, ప్రతాప్, బాలు, మల్లి, విజయ్, తదిరులు పాల్గొన్నారు.




## అర్హులకు అందని చేదోడు : పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 259వ రోజున 54వ డివిజన్లో వెంకటేశ్వరపురం పోస్టాఫీసు వీధి వాటర్ ట్యాంక్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ స్వయం ఉపాధి పొందే వారికి రూ.3 లక్షల నుండి రూ.10 లక్షల వరకు సబ్సిడీ రుణాలను అందివ్వాల్సిన ప్రభుత్వం ఆ రుణాలను ఇవ్వకుండా రూ.10 వేలను జగనన్న చేదోడు అంటూ ప్రకటించారని, కానీ వాస్తవం లో చేదోడు అర్హులకు కాకుండా అనర్హులకు అందుతోం దని ఆరోపించారు. వైసీపీ కార్య కర్తలు, వాలంటీర్లు ఇబ్బడి ముబ్బడిగా టైలరింగ్ వంటి నకిలీ ధ్రువపత్రాలను రూపొం దింపజేసి అనర్హుల ఖాతాల్లో చేదోడు డబ్బు వేయించి వాటాల రూపంలో కోట్లాది రూపాయల నిధులను కాజేస్తున్నా రన్నారు. దీంతో అర్హత కల్గిన వారికి అటు ప్రభుత్వ రుణాలు రాక ఇటు చేదోడు లేక తీవ్రంగా నష్టపోతు న్నారని, ఉచితాల పేరుతో వైసీపీ ప్రభు త్వం స్కాము లకు పాల్పడుతోందని విమర్శించారు. పవ న్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే స్వయం ఉపాధి పొందే ప్రతి ఒక్క అర్హులకు ప్రభుత్వ సాయం రుణాల రూపంలో అందుతుందని, అరకొర సాయం అందిస్తూ స్కాములు చేసే విధానానికి పవనన్న ప్రభుత్వంలో చెక్ పెడతామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసైనికులు సమైక్యంగా శ్రమించాలి

**- బత్తుల వెంకటలక్ష్మి**

**రాజాం (జనస్వరం) :** "జనం కోసం జనసేన" "మహా పాదయాత్రలీ 67వ రోజులో భాగంగా.. "నా సేన కోసం నా వంతు" కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది.

రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం కోరుకొండలో హాల సింగర్ పేట వీది ఇంటింటికి తిరుగుతూ, జన సేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశ యాలు, సామాజిక లక్ష్యాలు వివరించారు.

ఈ వైసీపీ అరాచక ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ, జనసేన ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు, భావితరా లకు జరగబోయే మంచిని వివరిస్తూ ప్రజాదారణతో ముందుకు సాగింది.

ఈ సందర్భంగా జనసైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ జనసైనికులు అందరూ క్రమశిక్షణతో సమైక్యంగా శ్రమించి, జనసేన ప్రభుత్వం ఏర్పడడానికి తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వీర మహిళలు, కోరుకొండ మండల జనసేన నాయకులు, హాల సింగర్ పేట జనసైనికులు పాల్గొన్నారు.



# ప్రజల ఆశీస్సులతోనే నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అవుతా

- 2019 ఎన్నికల తర్వాత నుండి నేటి వరకు నియోజకవర్గంలో ప్రజాసమస్యలపై, అధికార వైసీపీ తీరుపై అలుపెరుగని పోరాటం చేస్తున్నాం
- నేను నియోజకవర్గం వదిలి పారిపోలేదు, పక్క నియోజకవర్గాలను గెలకలేదు
- గత ఎన్నికల్లో నమ్మి ఓటీసిన ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్నాను
- ఎంత కష్టపడుతున్నామో పవన్ కళ్యాణ్‌కి పిన్ టూ పిన్ తెలుసు
- వినోద్ లాంటి వ్యక్తులు బలంగా నిలబడాలని నెల్లూరుకి వచ్చి ఆయనే స్వయంగా చెప్పిన మాటలు ఎంతో స్ఫూర్తిని నింపాయి
- పవన్ కళ్యాణ్ నిర్ణయమే శిరోధార్యం
- పవనన్న ప్రజాబాటతో ప్రజల ఆశీస్సులు దక్కుతున్నాయి
- జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 261వ రోజున 54వ డివిజన్లో వెంకటేశ్వరపురం భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలో జరగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదిన్నర క్రితం ఆనాటి జలవనరులశాఖామంత్రి అనిల్ కుమార్ యాదవ్ అసమర్థత వల్ల అన్నమయ్య డ్యామ్ తెగిపోయి సోమశిల జలాశయం ప్రమాదంలో పడి పెన్నాకు వరద పోటెత్తిన సమయంలో ఈ భగత్ సింగ్ కాలనీ మొత్తం నీట మునిగిందని, అంతకు ఏడాది ముందే నివర్ తుఫాను సమయంలో సోమశిల భద్రత, పెన్నా వరద తదితర విషయాలపై జిల్లా కలెక్టర్‌కి సమగ్ర నివేదిక ఇచ్చినా చర్యలు శూన్యమని, అన్ని రకాలుగా ప్రభుత్వం వైఫల్యం చెందుతూ ఉండింది కనుకే నేటికి కూడా ఈ ప్రాంతంలో ప్రమాదంలోనే ఉందన్నారు. ఈ ఒక్క అంశమే కాదని 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఆనాటి పరిస్థితుల దృష్ట్యా ఓటమి పాలైనా ఆత్మస్థైర్యం కోల్పోకుండా నాటి నుండి నేటి వరకు నియోజక వర్గంలో అనేక సమస్యల పైన నిరంతర పోరాటం చేస్తున్నామన్నారు. తాను నియోజకవర్గం వదిలి పారిపోలేదని, ప్రక్క నియోజకవర్గాలను ఏ రోజూ కూడా గెలకలేదని, పవన్ కళ్యాణ్‌ని, తనను నమ్మి ఓటీసిన ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్నా నని, ఆ కష్టం ఎంతనేది పవన్ కళ్యాణ్‌కి పిన్ టూ పిన్ తెలుసన్నారు. నివర్ తుఫాను సందర్భంలోనే నెల్లూరులో పర్యటించిన పవన్ కళ్యాణ్ మాట్లా డుతూ వినోద్ లాగా ప్రజల కోసం కష్టపడి పని చేసే వ్యక్తులు బలంగా నిలబడాలని స్వయంగా చెప్పిన మాటల స్ఫూర్తితోనే పవనన్న ప్రజాబాటకి అంకురార్పణ జరిగిందని, వచ్చే ఎన్నికల్లో పోటీ పవన్ కళ్యాణ్ నిర్ణయం ప్రకారమే ఉంటుందని, ఆయన మాటే తనకు శిరోధార్యం అని అన్నారు. ఎమ్మెల్యే అయి ప్రజల కోసం పని చేయాలనే ఆశ, తపన అనేకమందికి ఉంటుందని, పవనన్న ప్రజా బాటతో ప్రజల ఆశీస్సులు తనకు దక్కుతున్నాయని, పవన్ కళ్యాణ్ అవకాశమిస్తే, కాలం కలిసొస్తే ప్రజల ఆశీస్సులతోనే తాను ఎమ్మెల్యే అవుతానని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సాయం



**వేమూరు (జనస్వరం) :** నియోజకవర్గం కొల్లూరు మండలంలోని గాజుల్లంక గ్రామంలోని చందన రాంబాబు ఇల్లు షార్ట్ షర్క్యూట్ అవ్వటం వలన అగ్నికి దగ్ధం అవ్వటం జరిగినది. వారికి జనసేన పార్టీ తరుపున రూ.27500లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ, మండల అధ్యక్షుడు బొందలపాటి చలమయ్య, ఎంపీటీసీ వెలివల శివ సుబ్రహ్మణ్యం, బావిరెడ్డి హనుమంతరావు, పెసర్లంక సర్పంచ్ వెలివల రత్తయ్య పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్ళు తొలగిస్తారా..?

## కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 262వ రోజున 54వ డివిజన్లో వెంకటేశ్వరపురం భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అధికార వైసీపీ పార్టీకి పేదల ఇళ్ళను కూలగొట్టడం అలవాటుగా మారిందన్నారు. మైపాడు గేటు ప్రాంతంలో పేదలకు ఎటువంటి ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్ళు పగలగొట్టిన తరహాలోనే భగత్ సింగ్ కాలనీలో పేదల ఇళ్ళకు మార్కింగ్ వేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఒకవైపు సీఎం జగన్ రెడ్డి జగనన్న కాలనీలు అంటూ ప్రకటనలు ఊదరగొడుతుంటే ఇక్కడ వాస్తవంలో ఒక్కరికి కూడా లబ్ధి చేకూరలేదన్నారు. నాలుక గీసుకునే దానికి కూడా పనికిరాని బులుగు పచ్చ కాగితాలు ఇచ్చి ఇవే ఇళ్ళ పట్టాలు అంటూ వైసీపీ నేతలు, వాలంటీర్లు చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. పరిపాలన చేత కాని పరిస్థితులకు ఇది నిదర్శనమన్నారు. ప్రత్యామ్నాయం చూపకుండా పేదల ఇళ్ళ జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, పేదలకు అండగా నిలబడుతామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తక్షణమే వంతెన నిర్మాణ మరమ్మతులు చేపట్టాలి

## రాజంపేట జనసేనపార్టీ నాయకులు



**రాజంపేట (జనస్వరం) :** నియోజకవర్గ పరిధిలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలో బవనగిరిపల్లి గ్రామంలో సుమారు రెండు వేల మంది జనాభా అక్కడ నివాసం ఉంటున్నారు. అదేవిధంగా రాజంపేట పట్టణానికి కూతవేటు దూరంలో ఉండే శ్రీ లక్ష్మీ నరసింహస్వామి గుడికి అధిక సంఖ్యలో భక్తులు భారీగా నిరంతరం రవాణా చేస్తూంటారు. బవనగిరిపల్లి సమీపంలో ఉన్న వంతెన సమస్యలను స్థానిక పాలకులు, అధికారులు గుర్తించాలి. తేలికపాటి వర్షానికే ఒక వైపు చెరువు, ఇంకో వైపు పులంగి ఏరు, ఇరువైపులా వంతెన వద్ద వర్షపు నీరు అధికంగా చేరి తడుముకొని గుడికి, అక్కడ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలోనూ, ప్రస్తుతం కొనసాగుతున్న రాజంపేటకు సంబంధించి శాసనసభ సభ్యుడు మెడ వెంకట మల్లికార్జున రెడ్డి, లోకసభ సభ్యుడు పెదిరెడ్డి మిథున్ రెడ్డి, వారికేమో ఎలక్షన్లు వస్తే అక్కడ ప్రజలు ఓట్లు కోసం వాగ్దానాలు చేసినవి, హామీలు పలికినవి వారు వేసిన ఓట్లతో ప్రజాప్రతినిధులుగా అందలమెక్కిన తర్వాత అక్కడ గ్రామస్థుల సమస్యలు మాత్రం పట్టనట్లు గిట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై విమర్శిస్తూ హెచరిక జారి చేశారు. స్థానిక పాలకులు, సంబంధిత శాఖ ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణ నిధులు కింద మంజూరు చేసి ఎత్తైన వంతెన నిర్మాణ మరమ్మతులు వెంటనే చేపట్టాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్థులు, జనసైనికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మరుగు దొడ్లు నిర్మాణం కోసం భిక్షాటన

**ఖమ్మం (జనస్వరం) :** ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మరుగుదొడ్లు లేవు, ఉన్న కొన్ని పాఠశాలాల్లో కూడా పరిశుభ్రంగా లేవని కలెక్టర్‌కి, విద్యాశాఖ అధికారికి ఎన్ని సార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ వ్యవస్థలకు బుద్ధి వచ్చే విధంగా ఖమ్మం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు స్పందించే వరకు జనసేన పోరాటం చేస్తుంది లేని పక్షంలో భిక్షాటన చేసిన డబ్బులు ద్వారానే మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఈ భిక్షాటన మధ్యలో అనుకోకుండా కలిసిన ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణకి కూడా సమస్యను వివరించి భిక్షాటన చేయడం జరిగింది. స్థానిక ప్రజలు, అభ్యుదయవాదులు భిక్షాటన కార్యక్రమాన్ని అభినందిస్తూ తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు మెడబోయిన కార్తిక్, అజయ్ కృష్ణ, దేవేందర్, కొండా పవన్, బాణాల శ్రీకాంత్, ఉత్తమ్ రాజు, మాలిక్, రమణ కుమార్, పుల్లారావు, గంగాధర్, స్రవంత్ పాల్గొన్నారు.



# వైసిపి ప్రభుత్వంపై నమ్మకం లేక సిట్టింగ్ ఎమ్మెల్యే లే పార్టీ వదిలి పారిపోతున్నారు : గునుకుల కిషోర్



**నెల్లూరు (జనస్వరం) :** ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాల్సిన అవసరం ఉంది అంటూ.. 50వ డివిజన్ జనసేన కార్యకర్త అలేఖ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ డోర్ టు డోర్ జనసేన ప్రచారం చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా జగన్ అయోమయ పరిస్థితిని రాష్ట్ర తిరోగతిని చూడలేక ఎమ్మెల్యే పదవిలో ఉండగానే పార్టీ మారేందుకు ప్రయత్నిస్తున్నారు. సరైన ప్రణాళికలు లేని జగన్ ప్రభుత్వం వల్ల ఆర్థికంగా రాష్ట్రం వెనుకబడిపోతుంది, ఏ రంగం వారు కూడ సంతోషంగా లేరు. రానున్న రోజుల్లో వైసీపీ తరపున ప్రజలకు న్యాయం చేయలేమని భావించి ఎమ్మెల్యేలు పార్టీలు మారిపోతున్నట్లుగా అనిపిస్తుంది. ఈ సారి పవన్ కళ్యాణ్‌కి అవకాశం ఇవ్వాలని, సార్వత్రిక ఎన్నికల్లో మూడో ప్రత్యామ్నాయంగా ఎదగనున్న జనసేన పార్టీకి అవకాశం ఇచ్చి గాజు గ్లాస్‌కు ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌తో పాటు 50వ డివిజన్ జనసేన కార్యకర్త అలేక్, ప్రశాంత్ గౌడ్, కంథర్, అమీన్, హేమచంద్ర యాదవ్, చిన్నరాజా, షాజహాన్, ఇంతియాజ్, ప్రతాప్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప నాయకులు మహాత్మా గాంధీ



**మార్కాపురం, (జనస్వరం) :** స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ గాంధీ చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ అహింసనే ఆయుధంగా మలుచుకుని ఏదైనా సాధించవచ్చునని నిరూపించిన గొప్ప మహనీయులు గాంధీజీ. స్వరాజ్య సాధనకు అహింస అనే ఆయుధాన్ని వాడి ప్రపంచానికి దాని ప్రాధాన్యతను తెలిసేలా చేసిన ధీశాలి మహాత్మా గాంధీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ షాధిక్, మార్కాపురం పట్టణ అధ్యక్షులు డాక్టర్ ఇమామ్ సాహెబ్, మార్కాపురం మండల అధ్యక్షులు తాటి రమేష్, పూజ లక్ష్మీ, శిరిగిరి శ్రీనివాసులు, తిరుపతయ్య, బెల్లంకొండ రామక్రిష్ణ, ఖాజావలి, ఫణి, చందు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాజంపేట :**



నియోజకవర్గ పరిధిలోని టి. సుండుపల్లి మండల కేంద్రం నాలుగు రోడ్ల కూడలిలో జాతిపిత మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా జనసేన నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నేతలతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ సత్యాగ్రహం అనే ఆయుధంతో అహింసా మార్గంలో నడిపించిన మహాత్ముడు మనం స్వాతంత్ర భారత దేశంలో స్వేచ్ఛగా ఉన్నామంటే ఎంతో మంది మహనీయులు ప్రాణత్యాగలతోనే అని నేటి తరం గుర్తించుకోవాలన్నారు. వారి స్పూర్తితో అందరూ చైతన్యవంతులవ్వి మన సమాజాన్ని భవిష్యత్తులో బాధ్యతగా కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఆధారపడి ఉందని, రాబోయే భావితరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా భారతదేశ ప్రజల బానిసత్వాన్ని రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన "మహాత్మా గాంధీ" 75వ వర్ధంతి కార్యక్రమంలో జనసైనికులు, వివిధ సంఘాల నాయకులు, రైతులు, చెన్నంశెట్టి రామంజులు, తోట రవీంద్ర, సుబ్బరాజు, వెంకటయ్య, కృష్ణారెడ్డి, జగిలి రమణ, భాష, యువకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

**మైలవరం :**



మైలవరం నియోజకవర్గం, కొండపల్లి మున్సిపాలిటీలో జాతిపిత మహాత్మా గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా మార్కెట్ సెంటర్‌లో ఆర్యవైశ్య కళ్యాణ మండపం రోడ్డులో గల గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహనరావు (గాంధీ). ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహాత్మా గాంధీ సత్యాగ్రహం, అహింస, సహాయ నిరాకరణ, శాంతి యుత పోరాటాలతో మాత్రమే బ్రిటిష్ వారిపై విజయం సాధించారని, అహింస మార్గంలో మాత్రమే మనం మన హక్కులను సాధించగలమని ఆయన జాతిపితగా ఎదిగిన వైనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యర్రంశెట్టి నాని, సామల సుజాత, రామాంజనేయులు, రాగాల నాని, దూడల ఈశ్వర్, నాగభూషణం, బొమ్మల రమేష్, చరణ్, సిరిపురం సురేష్, శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట పాదయాత్ర



**ఏలూరు (జనస్వరం) :** ఏలూరు నియోజకవర్గాన్ని అట్టడుగు స్థాయికి తీసుకువెళ్లి సమస్యల నిలయంగా మార్చి వేశారని రెడ్డి అప్పలనాయుడు స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళనానిపై మండిపడ్డారు. 33వ రోజు పాదయాత్రలో భాగంగా 6వ డివిజన్‌లోని శివ కామాక్షి కాలనీ, ఆళ్ళనాని కాలనీలో ఆయన పర్యటిస్తూ ప్రజలు పడుతున్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ గతంలో మేము సర్పంచిగా, ఎంపీపీగా ఉన్నప్పుడు రోడ్లను వేయడం జరిగిందని తరువాత రోడ్లు గాని డ్రైనేజీలు గాని వేసిన దాఖలాలు లేవన్నారు. 200 రూపాయల దగ్గర నుండి మాకు పెన్షన్లు వచ్చేదని కానీ ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా పెన్షన్లను తొలగించారు. ఎన్నిసార్లు అప్లై చేసిన 200 యూనిట్లు వంక చెప్పి మా పెన్షన్లను పీకి వేస్తున్నారని, ఇంకొక ఆవిడ నా భర్తకు పెన్షన్ వచ్చేది. భర్త చనిపోయి నాలుగు సంవత్సరాలయింది కానీ ఈరోజుకు నాకు పెన్షన్లు రాలేదని నాకు ఏ ఆధారం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ డివిజన్‌లో చూసిన డ్రైనేజీ సరఫరా లేదు. మంచినీటి సదుపాయం లేదు. ఏ నాయకుడిని అడగాలో తెలియదు. ఎవరి దగ్గరికి వెళ్ళాలో తెలియదు. మొన్ననే ఎంఆర్సి కాలనీలో చూస్తే ఒకాయన చనిపోతే తంగెళ్ళమూడి స్మశానానికి తీసుకువెళ్లారు. అక్కడ వాళ్లు 10,000 డిమాండ్ చేశారు. తరువాత 6000 రూపాయలుకి బేరమాడారు. అంటే కార్పొరేషన్ 5000 నిర్ణయించింది కదా మీరు ఆరు వేల రూపాయలు చెల్లించడానికి ఏంటని అడుగుతున్నారు. ఇలా అయితే మేము సంస్కారాలు చేయనివ్వము అంటున్నారు.ఏలూరుని అట్టడుగుకి తోసి వేశారు. సమస్యల మయంలో పడేశారు.వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లను కూడా పీకి వేస్తున్నారని ఇలా ఐతే వాళ్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు ? ఏలూరు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే పెళ్లి సంబరాలు మునిగితేలుతున్నారని మండిపడ్డారు. వైసీపీ అధిష్టానం మిమ్మల్ని గడపగడపకు మన ప్రభుత్వమని తిరిగమని పంపితే ఎమ్మెల్యే ఆళ్ళనాని పెళ్లి పందిళ్లు ఏర్పాటు చేసుకొని మునిగి తేలుతున్నారని విమర్శించారు. ప్రజలు బాధల్లో ఉంటే మీరు ఈ విధంగా సంబరాలు చేసుకోవడం సబబేనా అని ప్రశ్నించారు ? ఆళ్ల నాని కాలనీలో సరైన వసతులు లేవు. ఏలూరు ప్రజలు చెబుతూనే ఉన్నారు ఆళ్ళనాని మా డివిజన్ కు వస్తే చొక్కా పట్టుకొని నిలదీస్తామని. ఇప్పటికైనా మీరు బుద్ధి తెచ్చుకుని స్థానిక ఎమ్మెల్యేగా ఉండి మీరు గాని మీ ప్రభుత్వం గానీ ప్రజల బాధలు తెలుసుకుని వాటికి పరిష్కారం చూపే విధంగా ఉండాలని ఏలూరు జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మలజ్యోతి కుమార్, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షుడు నగి రెడ్డి కాశి నరేష్, ఉపాధ్యక్షులు సుం దరనీడి ప్రసాద్,ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, అధికార ప్రతి నిధి అల్లు సాయి చరణ్, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు, ఎట్రించి ధర్మేంద్ర, సరళ, బొత్స మధు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, చిత్తరి శివ, కోలా శివ నాయకులు వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్, బోండా రాము నాయు డు, నిమ్మల శ్రీనివాసరావు, గుబ్బల నాగేశ్వరరావు, వేముల బాలు, గెడ్డం చైతన్య, బొద్దాపు గోవిందు, బలరాం, చీమల గోపి, మజ్జి శ్రీనివాసరావు,సురేష్ వీర మహిళలు కోలా సుజాత, తుమ్మపాల ఉమా దుర్గ, పండు ప్రియారాని, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# మారేపల్లి వాసి చెంతకు జనసేన



### నిత్యావసర సరుకులు పంపిణీ

**గంగాధర నెల్లూరు (జనస్వరం) :** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం, వెతుకుప్ప మండలం, మారేపల్లి పంచాయతీలోని మారేపల్లి గ్రామంలో ఆనందాచారి కుటుంబాన్ని జనసేన ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి అనవసర విషయాలు మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. గ్రామీణ అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపాలని, గ్రామీణ రోడ్ల వేయడంపై చొరవ చూపాలని అగ్రహం వ్యక్తం చేశారు. స్వామి నోటి దురుసు మానుకోవాలని, ప్రతిదీ ప్రజలు చూస్తున్నారు. స్వామికిదే ఇదే చివరి ఎన్నికలని, నారాయణస్వామి అసెంబ్లీ అభ్యర్థిగా వేస్ట్ అని, ఇక చాలు, ప్రజలు కూడా విసిగి వేసారి పోయారని, బందు ప్రీతితో నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని అగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు నాయ్యం జరగలేదని వేరొకరికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధాతప్త హృదయులకు అండగా జనసేన అండగా ఉంటుందని తెలిపారు. కష్టాలు ఎక్కడ ఉంటుందో జనసేన అక్కడుంటుందని తెలిపారు. మారేపల్లి గ్రామ నివాసి ఆనందాచారి ఇటీవల బైక్ ఆక్సిడెంట్ లో కాలుకి బలమైన దెబ్బ తగిలి బెడ్డుకే పరిమితమై ఉండగా అండగా జనసేన నిలబడి మారేపల్లి వాసి చెంతకు జనసేన చేరి నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షులు పురుషోత్తం, ఉపాధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి ముని,జిల్లా సంయుక్త కార్యదర్శి కోలార్ వెంకటేష్, సీనియర్ నాయకులు యతీశ్వర్ రెడ్డి, కార్వేటి నగరం మండల ఉపాధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి నరేష్, జనసేన నాయకులు భాస్కర్, అజయ్, శివ, చంద్రబాబు పాల్గొన్నారు.

## చింతపల్లిలో మన ఊరిలో జన వారధి

**నెల్లిమర్ల (జనస్వరం) :** ప్రజా సమస్యలను తెలుసుకోవడానికే మన ఊరిలో జన వారధి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జనసేన నియోజకవర్గ నాయకురాలు లోకం నాగమాధవి తెలిపారు. మండలంలోని చింతపల్లిలో జనసేన ఆధ్వర్యంలో మన ఊరిలో జనవారధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మత్స్యకార మహిళలు తమ గోడును ఆమె ముందు వినిపించారు. జెట్టీ నిర్మిస్తే వలసలను నివారించవచ్చని తెలిపారు. 2019లో అగ్నిప్రమాదంలో 25 ఇళ్లు కాలి బూడిదయ్యాయని, ఇంతవరకూ పరిహారం అందలేదని బాధితులు వాపోయారు. అనంతరం ఆమె స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు జమ్మరాజు, కారి అప్పల రాజు, తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ సమస్యలతో స్థానికులు సతమతమవుతుంటే పట్టించుకోని ఏకగ్రీవ వైసిపి కార్పొరేషన్



**నెల్లూరు (జనస్వరం) :** జనసేన కార్యకర్తల ఆత్మీయ పలకరింపులో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ 21 డివిజన్ జనసేన కార్యకర్త శరవణ ఆధ్వర్యంలో వారి ఇంటి చుట్టుపక్కల వారిని జనసేన పార్టీకి మద్దతు తెలపాల్సిందిగా కోరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ గెలిచిన వైసీపీ కార్పొరేటర్లు ప్రజలకు అందుబాటులో లేరు. అనేక డివిజనులతో డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలి అనారోగ్యానికి గురవుతున్న ప్రజలను పట్టించుకునే నాధుడే లేరు కార్పొరేటర్‌లో అందుబాటులో ఉండరు. ఫోన్ ట్యాపింగ్ చేసి మీ నాయకులు ఏమి అనుకుంటున్నారో అని తెలుసుకోవటం కాదు జగన్ పరదాలు తీసి మీ ప్రభుత్వం గురించి ప్రజలు ఎం అనుకుంటున్నారో కనుక్కోండి. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి గెలిచిన కార్పొరేటర్లు సంపాదించుకోవడమే ధ్యేయంగా ఉన్నారు. సుపరిపాలనే ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్న పవన్ కళ్యాణ్ గారికి ఈసారి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేశారు. గాజు గ్లాసికి ఓటు వేయించడమే ముఖ్య లక్ష్యంగా ఆరు రోజులుగా సాగుతున్న ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్‌తో పాటు శరవణ, సుమంత్ కుమార్, నయీం, హుస్న, సతీష్, సాయి, వెంకీ, తులసి రామ్, ప్రశాంత్ గౌడ్, కంథర్, హేమచంద్ర యాదవ్, ప్రసన్న, మౌనేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## వారాహి సైకిల్ వర్షన్ రిలీజ్ చేసిన నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్



**నెల్లూరు, (జనస్వరం) :** గతంలో జనసేన పార్టీ సింబల్‌ను, పవన్ కళ్యాణ్ ఫోటోను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా జనసేన సైకిల్స్ ను మార్కెట్లోకి విడుదల చేసిన మాదవ్ వారాహి సైకిల్ వర్షన్ ను నెల్లూరులో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుష్ట శిక్షణకు అవతారవెత్తిన అమ్మ వారాహి పేరుతో రాష్ట్రంలో అరాచక శక్తులను రూపుమాపేందుకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి వాహనంపై బయలుదేరారు. అదే రంగులను ఉపయోగిస్తూ జనసేన పార్టీ సింబల్ గాజు గ్లాసుని పవన్ కళ్యాణ్‌ని సైకిల్ పై ముద్రిస్తూ వారాహి సైకిల్ వర్షన్ సుధా మాధవ్ లాంచ్ చేయటం సంతోషంగా ఉంది. జనసేన పార్టీ పైన ఉన్న నమ్మకాన్ని పవన్ కళ్యాణ్ అభిమానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఇలాంటి ప్రయోగం అభినందనీయం. ఎంతో వ్యయంతో కూడుకున్న పని దాదాపుగా ఒకసారి ఈ మోడల్ తయారు చేయాలంటే 500 సైకిళ్ళు పైగా ఆర్డర్ చేయాల్సి ఉంది. జనసేన మీద పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో డబ్బు లెక్క చేయకుండా ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా జనసేన ముందుకు తీసుకెళుతున్న వారికి శుధాభినందనలు. జనసైనికులు జనసేన మద్దతు దారులు అందరూ కూడా ఒకసారి సుబేదార్ పేట నందు గల వారి వారి సైకిల్ షాప్ కి ఇచ్చేసి వారిని ఆదరించాల్సిందిగా కోరుకుంటున్నానని తెలిపారు.

నెల్లూరు సిటీ సుబేదార్ పేట నందు గల వారి సైకిల్ షాప్ నందు జరిగిన ఈ కార్యక్రమానికి గురుకుల కిషోర్ తో పాటు ప్రశాంత్ గౌడ్, అలేఖ్, కంధర్, హేమ చంద్ర యాదవ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపాలెంలో పేడాడ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో జనంకోసం జనసేన



ఆమదాలవలస (జనస్వరం) : సరుబుజ్జిలి మండలం (పెద్దపాలెం గ్రామంలో) ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఇంటి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు, షణ్ముఖ వ్యూహం, అధినేత కౌలు రైతులకి అండగా నిలబడే విధానం గురించి తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ గెలిస్తే ప్రజల పక్షాన నిలబడి చేసే పనులు వివిధ అంశాలతో కరపత్రం రూపంలో జనం కోసం జనసేన కార్యక్రమంతో పేడాడ రామ్మోహన్ రావు వివరించారు. గ్రామంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పైడి.మురళి మోహన్, మండల నాయకులు మురాల మిన్నరావు, మూడెడ్ల సత్యనారాయణ, గణేష్,కోటి, రాధాకృష్ణ, సాగర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నిఘా పెట్టిన వైసీపీ నాయకులను ప్రజలే తరిమి తరిమి కొడతారు

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 264వ రోజున 54వ డివిజన్ వెంకటేశ్వరపురం జనార్ధన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో జరగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ తో ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నాయకులపై నిఘా పెట్టిన వైసీపీ ప్రభుత్వం, ఫేస్ రికగ్నిషన్ వంటి మొబైల్ యాప్ లతో ప్రభుత్వ ఉద్యోగుల మీద నిఘా పెట్టిందని, వాలంటీర్లతో ప్రజలందరి మీద నిఘా పెట్టిందని అన్నారు. ఈ రకంగా ప్రజల వ్యక్తిగత భద్రతకు భంగం కలిగిస్తూ స్వేచ్ఛను హరిస్తోందని అన్నారు. ప్రభుత్వానికి ఉన్న వందలాది పనికిమాలిన సలహాదారుల్లో ఎవరి సలహాలో ఇవి కాని ఈ ప్రభుత్వం పై ప్రజల తీవ్ర వ్యతిరేకతకు ఈ నిఘానే నాందిగా మారిందన్నారు. ఆ వ్యతిరేకతను ఎమ్మెల్యేల తిరుగుబాటు రూపంలో, ప్రభుత్వ ఉద్యోగులను హౌస్ అరెస్ట్ చేయడం వంటి చర్యల రూపంలో మనం ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. వాలంటీర్లతో ఈ ప్రభుత్వం తమ మీద నిఘాను ఎలా పెట్టి తమను వేధింపులకు గురి చేస్తుందో ఇప్పుడిప్పుడే ప్రతి ఒక్కరికీ అర్థం అవుతోందని, తమ భద్రతకి భంగం కలిగిస్తున్న వైసీపీ నాయకులను ప్రజలందరూ తరిమి తరిమి కొట్టే రోజులు ఎంతో దూరంలో లేవని కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమస్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay
UPI id : janaswaram@ybl